పేజీలు :12
వెల :5/-
మీడియా టుడే
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 95 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 06-7-2026 పేజీలు 12 వెల 5/-

# మెట్రో ఫైళ్లు కదిలించండి

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కిషన్‌రెడ్డి.. వ్యక్తిగతంగా జోక్యం చేసుకోండి
- ఖట్టర్.. తక్షణమే ప్రత్యేక చొరవ చూపండి
- మెట్రో విస్తరణలో జాప్యం లేకుండా చూడండి
- కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ అత్యవసర లేఖలు
- ఫేజ్-2 విస్తరణకు తక్షణమే ఆమోదం తెలపాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి ఫేజ్-1 బదిలీని వేగిరం చేయాలి
- ప్రాజెక్టు ఆలస్యమయ్యే ప్రతి నెలా భారీ మూల్యం
- ఎస్‌బీఐ క్యాప్స్ నియామకంలో ఎందుకీ జాప్యం?
- జూన్‌లో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికీ అమలు కాలేదు
- లేఖల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవేదన



**హైదరాబాద్, జూలై 5 :మీడియా టుడే**
రాష్ట్ర భవిష్యత్తు ప్రగతికి, హైదరాబాద్ మహానగర ప్రజా రవాణా వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణ (ఫేజ్-2), నిర్వహణ (ఫేజ్-1) విషయాల్లో కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఫేజ్-2 నిర్మాణానికి తక్షణమే పరిపాలన, ఆర్థిక ఆమోదం తెలపాలని, ఫేజ్-1 ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు అంశాలు పరస్పరం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నందున.. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిలకు శనివారం సీఎం వేర్వేరుగా లేఖలు రాశారు. మెట్రో ప్రాజెక్టు అమలులో జరిగే ఆలస్యం వల్ల ప్రతి నెలా ధరల పెరుగుదల, వడ్డీ భారం, నిర్మాణ సామగ్రి వ్యయం పెరిగి ప్రాజెక్టుపై రూ.వేల కోట్ల అదనపు భారం పడే ప్రమాదం ఉందని లేఖల్లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లేఖల ప్రతిని ముఖ్యమంత్రి కార్యాలయం ఆదివారం మీడియాకు విడుదల చేసింది. ఇందులో.. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ విషయంలో కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, కిషన్‌రెడ్డి వ్యక్తిగతంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సీఎం కోరారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలతో స్వయంగా మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న అంశాలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జూన్ 23న రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో, 24న పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో.. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో జరిగిన కీలక సమావేశాలను లేఖలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా గుర్తుచేశారు. ఆ సమావేశాల్లో.. హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 బదిలీ, ఫేజ్-2 విస్తరణపై ఎంతో విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకు న్నప్పటికీ, ఇప్పటివరకు వాటిలో ఒక్కటి కూడా అమల్లోకి రాలేదంటూ అసంతృప్తి, ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ (ఎస్‌బీఐ క్యాప్స్)కు హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 విలువ నిర్ధారణ, ఆర్థిక పరిస్థితుల సమీక్ష, తెలంగాణ ప్రభుత్వానికి బదిలీకి అవసరమైన ఆర్థిక పరిశీలన బాధ్యతలు అప్పగించాలనే అంగీకారం కుదిరిందని సీఎం తెలిపారు. అలాగే ప్రస్తుతం ఉన్న అధిక వడ్డీ రుణాలను తక్కువ వడ్డీ రుణాలుగా మార్చే రీఫైనాన్సింగ్ అవకాశాలను కూడా ఎస్‌బీఐ క్యాప్స్ పరిశీలించాలని నిర్ణయించిన విషయాన్ని గుర్తు చేశారు. మెట్రో ఫేజ్-2 నిర్మాణానికి భారీ స్థాయిలో పెట్టుబడులు అవసరమవుతాయని, అందుకే ఫేజ్-2కు అవసరమైన ఆర్థిక నమూనా, దీర్ఘకాలిక రుణాల సమీకరణ, వివిధ నిధుల వనరుల అన్వేషణ, సమగ్ర ఆర్థిక వ్యూహానికి కూడా అదే సంస్థ రూపకల్పన చేయాలని నాటి భేటీలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## ఫాతిమా క్యాంపస్‌పై మౌనమెందుకు?

- మజ్లిస్ రక్షణకు వెనుకాడని కాంగ్రెస్ ప్రభుత్వం
- సామాన్యుల కట్టడాలపైనే హైడ్రా కఠిన వైఖరి
- పక్షపాత పాలనకు ఇదే ఉదాహరణ: కిషన్ రెడ్డి
- రాష్ట్రంలో మేం అధికారంలోకి వస్తే ఫాతిమా విద్యా సంస్థలను కూల్చేస్తాం: బండి సంజయ్



**హైదరాబాద్, జూలై 5 మీడియా టుడే**
సల్కం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫాతిమా ఓవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సామాన్యుల కట్టడాలపై కఠినంగా వ్యవహరిస్తున్న హైడ్రా.. ఒవైసీ ఎడ్యుకేషన్ క్యాంపస్ విషయంలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తోందని ఆదివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. హైకోర్టు పలుమార్లు చీవాట్లు పెట్టినా ప్రభుత్వ తీరులో మార్పులేదని కిషన్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. 'భూములు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో కమీషన్ల కోసం ఆరాటపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. సామాన్య ప్రజల జీవనోపాధిని బలిచేస్తోంది. అదే సమయంలో మజ్లిస్ పార్టీని కాపాడేందుకు ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడటం లేదు. రేవంత్ సర్కార్.. సెలక్టివ్ గవర్నెన్స్ (పక్షపాత పాలన)కు హైడ్రా ఓ ఉదాహరణ' అని ఆరోపించారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీని యావత్ ముస్లిం సమాజానికి ప్రతినిధిగా భావిస్తున్నట్లుగా వ్యవహరిస్తోంది. ఇది పూర్తిగా తప్పు. హైడ్రా చర్యల వల్ల పేద ముస్లింల ఇళ్లు కూడా కూల్చివేశారు. వారి జీవనోపాధి దెబ్బతింటే మజ్లిస్ గానీ, కాంగ్రెస్ గానీ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ముస్లిం సమాజంపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమలేదు.. తమ మిత్రుడైన ఒవైసీకి ఇబ్బంది కలగకూడదన్నట్లుగా, మజ్లిస్ ప్రయోజనాలకు కాపాడేలా.. రేవంత్ సర్కారు వ్యవహరిస్తోందని స్పష్టంగా అర్థమవుతోంది' అని ధ్వజమెత్తారు. 'ఫాతిమా విద్యాసంస్థల వ్యవహారం, కాంగ్రెస్ ప్రభుత్వ ఓటు బ్యాంకు రాజకీయాలను, మజ్లిస్ ద్వంద్వ వైఖరిని బట్టబయలు చేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మతపరమైన, ఓటు బ్యాంకు రాజకీయాలను చేయడం మానుకోవాలి. ప్రజలందరికీ ఒకే చట్టం, ఒకే న్యాయం అనే సూత్రాన్ని అమలు చేయాలి' అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే సల్కం చెరువును ఆక్రమించుకుని కట్టిన ఫాతిమా విద్యా సంస్థలను కూల్చివేస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రకటించారు. ఆ సంస్థల్లోని విద్యార్థులకు ప్రత్యామ్నాయం చూపిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అండతోనే ఎంఎఐఎం అధినేత ఒవైసీ బరితెగించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## అన్ని జేపీసీల నివేదికలను సమర్పించండి

చైర్మన్‌లకు కేంద్రం సూచన..ఈ సమావేశాల్లోనే డీలిమిటేషన్ బిల్లు!



**న్యూఢిల్లీ, జూలై 5 మీడియా టుడే**
జమిలి ఎన్నికలతో సహా పార్లమెంట్ సంయుక్త కమిటీల(జేపీసీ) పరిశీలనలో ఉన్న అన్ని బిల్లులపై నివేదికలను జూలై 20 నుంచి ప్రారంభమయ్యే వర్షాకాల సమావేశాల్లోనే సమర్పించాలని కేంద్రం ఆయా జేపీసీ చైర్మన్లకు సూచించినట్లు తెలిసింది. ఒకే దేశం - ఒకే ఎన్నిక పేరుతో నిర్వహించే జమిలి ఎన్నికల విషయం పరిశీలించేందుకు బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నేతృత్వంలోని 39 మంది సభ్యుల కమిటీ తన నివేదికకు తుది మెరుగులు దిద్దుతున్నట్లు తెలిసింది. అదేవిధంగా దేశ వ్యాప్తంగా ఉన్న యూజీసీ, ఏఐసీటీఈ వంటి సంస్థలన్నిటినీ ఒకే సంస్థ అధీనంలోకి తీసుకువచ్చే వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్‌కు సంబంధించిన బిల్లుపై ఏర్పర్చిన జేపీసీ నివేదికను చైర్మన్ పురంధేశ్వరి ఈ సమావే శాల్లోనే సమర్పించనున్నారు.

## రాముడి సొమ్ముతో విల్లాలు, విలాసాలు

- నిత్యం రూ.6-8 లక్షలు నొక్కేసిన వైనం
- అయోధ్య విరాళాల పక్కదారిలో వెలుగులోకి సంచలన విషయాలు
- రూ.5 కోట్ల రామచరిత్ మానస్ పుస్తకం కూడా మాయం?



**లక్నో, న్యూఢిల్లీ జూలై 5: మీడియా టుడే**
అయోధ్య రామాలయ విరాళాల అక్రమాలపై దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. రోజుకు ఏకంగా రూ.6 నుంచి రూ.8 లక్షల మధ్య రాముడి సొమ్ము అక్రమార్కుల జేబుల్లోకి వెళ్లి ఉంటుందని అంచనా. బ్యాంక్ అధికారులను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ప్రశ్నించి నప్పుడు ఈ విషయాలు వెల్లడయ్యాయి. అక్రమాలు వెలుగుచూడక ముందు వరకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ బ్యాంక్ ఖాతాకు రోజూ రూ.16-18 లక్షలు వరకు జమయ్యేవి. ఆ తర్వాత ఇవి ఒక్కసారిగా రూ.24-26 లక్షలకు పెరిగినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ ప్రకారం రోజుకు 8 లక్షల వరకు కాజేసినట్లు తెలుస్తోంది. ఎనిమిది మంది నిందితుల్లో ఐదుగురు అనుమానాస్పదంగా సీసీటీవీ ఫుటేజీల్లో కనిపించడం తెలిసిందే. వీరు విరాళాలను లెక్కించే సమయంలో, బ్యాంకుకు తరలించే సమయంలో జేబులు, షూ సాక్సుల్లో దాచేసి, పక్కదారి పట్టించడం గమనార్హం. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా నియమితులైన వీరు, భక్తుల కానుకలను బాగానే బుక్కేసి ఉంటారని తెలుస్తోంది. సిట్ నివేదిక ఇంకా వెలుగు చూడాల్సి ఉన్నప్పటికీ ఇందులోని కొన్ని సంచలన విషయాలు విశ్వసనీయ వర్గాల సమాచారం ఆధారంగా బయటకు వచ్చాయి. నిందితుల్లో ఒకరైన ఔట్‌సోర్స్ ఉద్యోగి అవినాష్ శుక్లా.. ఆలయంలో కానుకల లెక్కింపు కేంద్రం వద్ద ఉద్యోగిగా నియమితుడు కాక ముందు వరకు హనుమాన్ గుహ వద్ద తాగునీటి విక్రయ కేంద్రం నిర్వహించే వాడని తెలిసింది. శనివారం రాత్రి అతడినుంచి అయోధ్య పోలీసులు మారుతి బ్రెజ్జా ఎస్‌యూవీని సీజ్ చేశారు. మరో నిందితుడైన లవ్‌కుష్ మిశ్రా గతేడాది అక్టోబర్ 16న బనీపూర్ ప్రాంతంలో 1,000 చదరపు అడుగుల ప్లాట్ కొనుగోలు చేసినట్టు వెలుగు చూసింది. రిజిస్టర్డ్ విలువ రూ.8లక్షలే ఉన్నప్పటికీ, మార్కెట్ విలువ రూ.25లక్షలు ఉంటుందని తెలుస్తోంది. మరో నిందితుడైన రామ్ శంకర్ అలియాస్ టిన్ను గతంలో డ్రైవర్‌గా పనిచేయగా, విరాళాల సొమ్ముతో ఒక హాస్టల్‌ను తెరిచినట్టు తెలిసింది.

# కుట్రలు, బూతులు, హింస!

## వైసీపీ నమ్ముకున్నది వీటినే.. ప్రభుత్వంపై బురదజల్లేందుకు ఫండింగ్

- నన్ను, పవన్‌ను దూషించేందుకు సోషల్ మీడియాకు నిధులు
- కంపెనీల తరిమివేతే వారి పని
- ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధిని అడ్డుకోలేరు
- క్వాంటమ్, సెమీకండక్టర్లలో ఏపీకి భారీగా పెట్టుబడులు
- కుప్పంలో చంద్రబాబు వెల్లడి
- టీడీపీ నేతలు, శ్రేణులతోనూ భేటీ
- స్థానిక ఎన్నికల్లో కూటమిదే విజయం
- 2029లో గతం కంటే మెజారిటీలు పెరగాలి: సీఎం
- సొంత నియోజకవర్గంలో ముగిసిన మూడ్రోజుల పర్యటన





**కుప్పం, జూలై 5 మీడియా టుడే**
'గొడ్డలి పార్టీ నేతలు ప్రత్యేకంగా ఫండింగ్ చేసి మరీ కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. ప్రభుత్వాన్ని, నాయకులను తిట్టిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. కుప్పం పర్యటనలో భాగంగా ఆదివారం మూడో(చివరి) రోజు ఆయన కడపల్లెలోని తన నివాసంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. టీడీపీ శ్రేణులతోనూ సమావేశమయ్యారు. 'నాతో పాటు పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేసేందుకు కొన్ని సోషల్ మీడియా గ్రూపులకు పెద్దఎత్తున నిధులు ఇస్తున్నారు. హింస, బూతులనే గొడ్డలి పార్టీ నమ్ముకుంది. ఫ్యాక్షన్, రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తోంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోలేరు' అని తేల్చిచెప్పారు. 'ఇంధన రంగంలో సౌర, పవన విద్యుదుత్పత్తితో పాటు ఇతర అత్యుత్తమ విద్యుత్ సరఫరా విధానాలను అందుబాటులోకి తెస్తున్నాం. దేశంలోనే ప్రముఖ స్టీల్ పరిశ్రమలైన ఆర్సెలార్ మిట్టల్, జిందాల్ సౌత్‌వట?స్ట (జేఎస్‌డబ్ల్యూ) కంపెనీలు రాష్ట్రంలో ఉక్కు కర్మాగారాలను నిర్మిస్తున్నాయి. పరిశ్రమలకే కాకుండా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనానికీ ప్రాధాన్యం ఇస్తున్నాం' అని తెలిపారు. గత పాలకులు కంపెనీలకు భూములిచ్చి వివాదాలు సృష్టించారని ఆరోపించారు. ఒడిసాలో ఖనిజ సంపదతో ఆ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తే.. ఏపీలో కేవలం ఒకే ఒక్క వ్యక్తి లబ్ధి కోసం విలువైన భూములు, ఖనిజ సంపదను బ్లాక్ చేశారని ధ్వజమెత్తారు. ఆన్‌రాక్ సహా పలు సంస్థలు ఇబ్బందుల్లో పడ్డాయని చెప్పారు. 'త్వరలో రానున్న మున్సిపల్ సహా అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమే గెలువబోతోంది. 2029 ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చి తీరుతాం. గతానికంటే మెజారిటీలు పెరిగేలా కృషి చేయాలి. కార్యకర్తల ఆర్థిక సాధికారతకు పార్టీపరంగా కృషి చేస్తున్నాం. చెడ్డపేరు తెచ్చుకునేలా ఎవరూ వ్యవహరించకూడదు. పనితీరు ఆధారంగా పదవులు దక్కుతాయి. ఎలాంటి మొహమాటాలూ ఉండవు. పార్టీ కోసం పనిచేసేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలి. పార్టీ సూచనలకు అనుగుణంగా ఈ ప్రక్రియను చేపట్టాలి' అని టీడీపీ శ్రేణులకు చంద్రబాబు సూచించారు. 2019-24 కాలం రాష్ట్రానికి ఓ పీడకల లాంటిదన్నారు. గొడ్డలి పార్టీ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పేదల పక్షాన నిలిచే టీడీపీ నేతలు, కార్యకర్తలకు అధికారులు, పోలీసులు కూడా సహకరించాల్సిందేనని సీఎం స్పష్టంచేశారు. 'పై స్థాయిలోనే కాదు, క్షేత్రస్థాయిలో కూడా పొలిటికల్ గవర్నెన్స్ ఉండాలి. సమస్యల పరిష్కారంలో పోలీసులు, అధికారులతో పార్టీ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలి.

## అదానీపై కేసు పెట్టాల్సింది కాదు

- భారత్‌లో అదానీ లంచాలు ఇచ్చారన్న ఆరోపణలు
- అమెరికా కోర్టుల్లో నిరూపించడం సాధ్యంకాదు
- ఫెడరల్ కోర్టులో అమెరికా న్యాయశాఖ అఫిడవిట్
- కేసును పూర్తిగా ఉపసంహరించుకోవాలని నిర్ణయం



**న్యూయార్క్, జూలై 5: మీడియా టుడే**
భారత్‌లో ప్రాజెక్టుల కోసం భారీగా లంచాలు ఇచ్చారని, పెట్టుబడిదారుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా వ్యవహరించారని అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు పెట్టి ఉండాల్సింది కాదని అమెరికా న్యాయశాఖ పేర్కొంది. అసలు ఈ వ్యవహారంలో అమెరికా జాతీయ భద్రతకుగానీ, పెట్టుబడిదారులకుగానీ పైసా నష్టం జరగలేదని స్పష్టం చేసింది. అదానీ గ్రూప్ అమెరికాలో భారీగా పెట్టుబడులకు సిద్ధమైనందునే కేసు ఉప సంహరించుకుంటున్నారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని పేర్కొంది. ఈ మేరకు అమెరికా జాతీయ (ఫెడరల్) కోర్టులో తాజాగా అఫిడవిట్ దాఖలు చేసింది. అంతేకాదు లోపభూయిష్టమైన ఈ కేసును పూర్తిగా ఉపసంహరించుకోవాలన్న తమ నిర్ణయాన్ని సమీక్షించడంలో కోర్టు పాత్ర కూడా పరిమితమేనని పేర్కొంది. అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ, మరో ఏడుగురిపై 2024లో బైడెన్ ప్రభుత్వ హయాంలో అమెరికా న్యాయశాఖ కేసు నమోదు చేసింది. వారు భారత ప్రభుత్వ అధికారులు, నేతలకు సుమారు రూ.2,300 కోట్లు(250 మిలియన్ డాలర్లు) లంచాలు ఇచ్చి భారీ ప్రాజెక్టులు పొందారని.. వాటితో పెట్టుబడిదారులను తప్పుదోవ పట్టించి వేల కోట్లు సమీకరించారని ఆరోపించింది. ఆ సమయంలో అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా పెట్టుబడిదారుల నుంచి సుమారు రూ.1,700 కోట్లు (175 మిలియన్ డాలర్లు) పెట్టుబడులు సమీకరించిందని పేర్కొంది.

# మారుతీ నగర్, మధురానగర్ కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి  మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

### సమస్యల పరిష్కారానికి హామీ



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 5 :** బీరంగూడ డివిజన్ పరిధిలోని మారుతి నగర్, మధురా నగర్ కాలనీలో పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ లు పర్యటించి.. ప్రజలతో నేరుగా సమావేశమయ్యారు. కాలనీలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలు రోజురోజుకి అభివృద్ధి చెందిన మూలంగా పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు పునర్నిర్మానం చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు. పై రెండు కాలనీలలో ప్రధాన సమస్యలైన యుజిడి, వర్షపు నీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్ ను ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. అతి త్వరలో వీటి నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. బీరంగూడ శివాలయం కమాన్ వద్ద డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిఈ వెంకటరమణకు సూచించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజల సమస్యలు అవగతమవుతాయని అధికారులకు తెలిపారు. ప్రతి కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల సైతం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగదీష్, రమేష్ గౌడ్, సునీత, లక్ష్మీకాంత్ రెడ్డి, దాసు, మల్లేష్, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కొంగరి ప్రకాష్

**జెడి మల్లంపల్లి జులై 5 (మీడియా టుడే ప్రతినిధి)** ఎమ్మార్పీఎస్ మల్లంపల్లి మండల అధ్యక్షుడిగా కొంగరి ప్రకాష్ ఆదివారం నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి చాతాళ్ళ రమేష్ మాదిగ కొంగరి ప్రకాష్ ను నియమిస్తూ, నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన గో టు విలేజ్ కార్యక్రమం ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో నిర్వహించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు చదువుతో పాటు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం మల్లంపల్లి మండల నూతన కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా కొంగరి ప్రకాష్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా నత్తి రమేష్ మాదిగ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొంగరి ప్రకాష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా ఇన్చార్జి ప్రకాష్ జిల్లా అధ్యక్షులు, మండల ఇన్చార్జిలకు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాదిగ హక్కులను సాధించుకునేందుకు నిరంతరం పనిచేస్తానని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ కమిటీలను నియమించి, తమ హక్కుల సాధనకై ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు కొంగరి నరేందర్, మంద కుమార్ మాదిగ, తాళ్లపల్లి సాంబయ్య మాదిగ, కోగిల శ్రీనివాస్ మాదిగ, కందుగుల రవి మాదిగ, రొంటాల రవి మాదిగ, ఈరెల్లి రవి మాదిగ, కందుకల కరుణాకర్ మాదిగ, కన్నం రాజు మాదిగ, లద్దునూరి రాజశేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఇండ్ల కల నెరవేర్చిన కాంగ్రెస్  సర్కార్



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 5 న్యూస్,** ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లో జెగపతి వెంకటమ్మ ఔ/రా జెగపతి వెంకటేష్ గార్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జెరిగింది ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సొంత ఇశీటి కల నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎనముల రేవంత్ రెడ్డి గారు మరియు కిచన్న గారి లక్ష్మా రెడ్డి గారి సహాయ సహకారం తో నెరవేరాడంతో ఆదంపతులు సంతోషం తో నేడు గృహప్రవేశం చేసారు ఈకార్యక్రమా ముఖ్య అతిధులుగా ౹ాజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి విచ్చేసి పూజ కార్యక్రమాలలో పాల్గొని అదంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు టిట్ల కృష్ణ,తెలంగాణ రాష్ట్ర యూత్ సెక్రటరీ లిసామిడి చరణ్ రెడ్డి నక్క బాల కృష్ణ, మండల్ యూత్ వైస్ జూతీవంఅనవత్ వరి కుప్పల శివ ఆలేటి గిరిబాబు, గడివేముల కృష్ణ, ఇందిరమ్మ కమిటి సభ్యులు సార్ల రవి గుడటి. నర్సింహా, దేరింగుల వంశీ. మిర్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# భార్య హత్య కేసులో భర్త అరెస్టు

- ఉప్పల్ పోలీసుల వేగవంతమైన దర్యాప్తు
- భార్యపై అనుమానంతో హత్య చేసినట్లు నిందితుడి ఒప్పుకోలు
- నిందితుడికి రిమాండ్.. రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం



**ఉప్పల్, జూలై 5 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారుపోలీసుల కథనం ప్రకారం.. జూలై 4న పాపితోట్టి జెస్సికాను ఆమె భర్త పాపితోట్టి సురేష్ (42) కత్తితో పొడిచి హత్య చేశాడు. ఈ ఘటనపై మృతురాలి సోదరుడు జేపనియ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని ముషీరాబాద్‌లో అదుపులోకి తీసుకుని విచారించగా, భార్యపై అనుమానంతో ఆమె నిద్రిస్తున్న సమయంలో కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని, జూలై 5న న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డి తెలిపారు.

# వివాహా వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు  సామిడి గోపాల్ రెడ్డి



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 5 న్యూస్,** ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడేటి నర్సింహా గారి. కుమారుడు వినోద్ కుమార్ శిరీష ల వివాహా వేడుకల్లో పాల్గొన్న ౹ాజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి

# ఎస్సీ వర్గీకరణ పేరుతో బీజేపీ  రాజకీయ కుట్ర

- -మోడీ బిజెపి మాలల పట్ల చిన్నచూపు తగదు
- -59 ఎస్సీ కులాలకు రిజర్వేషన్లు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు.
- -ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా పార్లమెంట్ లో చట్టం చేయాలి.
- -విలేకరుల సమావేశంలో మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు.
- -డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఎస్సీ వర్గీకరణ పేరుతో మోడీ బిజెపి ప్రభుత్వం రాజకీయ కుట్ర చేస్తుందని, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో చట్టం చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులుడాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఖమ్మం అంబేద్కర్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులుడాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ.మోడీ బిజెపి ప్రభుత్వం దళితుల మధ్య చిచ్చు రేపుతుందని, మాలల పట్ల చిన్న చూపు చూస్తూ మాల సామాజిక వర్గాన్ని అణచి వేసేందుకు కుట్ర చేయటం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాలలో నామమాత్రంగా అమలు చేస్తున్నాయని, రెండు తెలుగు రాష్ట్రాలలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి లు 59 ఎస్సీ కులాలకు రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలలను తడి గుడ్డతో గొంతులు కోస్తుందని ఆరోపించారు. సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు అని మోడీ బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. దళితుల ఐక్యతపై కుట్ర చేయటం మానుకోవాలని, మాల వర్గం పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరైనది కాదని పేర్కొన్నారు. మాలలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకూడదని, పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చట్టం చేసే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం దారుణం అన్నారు. తప్ప జాతి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని, దీనిని ఎదుర్కొనేందుకు మాలలు సిద్ధంగా ఉండాలని, తమ జాతి ఉనికిని కాపాడుకోవడం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జా శరత్ మోహన్ దాసరి రమేష్, బీరం సతీష్ కుమార్, , పలిగిరి కనకరాజు,వేచల దారా నూకరాజు, లింగాల రవికుమార్, వీరభద్రం,కామా ప్రభాకర్, అమ్మదాల ఉపేంద్ర కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

# (SIR)ప్రక్రియ లో భాగంగా ఓటర్ల సవరణ కార్యక్రమం



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 5 అవషం** (SIR )ప్రక్రియ లో భాగంగా ఓటర్ల సవరణ కార్యక్రమం ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లో జెరిగింది 177 178 , 184 దీూా లు గుమ్మలా రవీందర్ రెడ్డి కాట్నే పద్మశ్రీ మూర్తి తో ౹ాజజ ప్రచారకమిటీసభ్యులు సామిడి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు

# అంజి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యాచరణ సమావేశం

- జూలై 7న ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపు
- అన్ని డివిజన్లలో జెండా ఆవిష్కరణ, ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం
- ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకుల పిలుపు



**ఉప్పల్, జూలై 5 (మీడియా టుడే ప్రతినిధి):** జూలై 7న జరిగే 32వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంతో పాటు వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నాచారంలో ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యాచరణ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చదువుల్లో ప్రతిభ కనబర్చిన అణగారిన వర్గాల విద్యార్థులను సన్మానించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం నాలుగు దశాబ్దాలుగా మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటాన్ని కొనసాగిస్తూ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో బండారి సాయి మాదిగ, చోళ రమేష్ మాదిగ, చేవెళ్ల రమేష్, మల్లయ్య, బ్రమ్మ, అజయ్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 5 :**



ఆర్మూర్ పట్టణంలోని కోటర్మూర్ లో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన విషాద ఘటన ఆదివారం చోటుచేసుకుంది. అక్కడ ఉన్న స్థానికుల సమాచారం మేరకు, శ్రీనివాస్ పంట పొలంలో నీటి మోటారును మరమ్మతు చేసేందుకు వెళ్లారు ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్ కు గురయ్యారు. గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఘటన విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు అధికారులు తెలిపారు.

## ములుగులో  ఎన్యుమరేషన్(ఎస్ ఐ ఆర్ )ఫారమ్ నమోదు శిబిరాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి



**ములుగు మున్సిపల్ జూలై05(మీడియా టుడే)** ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఎన్యుమరేషన్ ఫారమ్‌ల నమోదుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి సందర్శించారు. ఈ సందర్భంగా ఫారమ్‌ను ఎలా సక్రమంగా నింపాలో ప్రజలకు వివరించి, అవసరమైన వ్యక్తిగత వివరాలు, పిల్లల సమాచారం మరియు ఇతర వివరాలను పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి అర్హత గల కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఫారమ్‌లను తప్పనిసరిగా పూర్తి చేయాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా అంగన్‌వాడీ సిబ్బంది ప్రజలకు పూర్తి సహకారం అందించి, ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జే. విజయలక్ష్మి, ఏ. లక్ష్మీకాంతమ్మ, ఎం. లత, దీూా లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి శ్రీ దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కు ఆహ్వానం : మాజీ ఎంపిటిసి బింగి భాస్కర్



**జగదేవపూర్: జూలై05: (మీడియా టూడే)** జగదేవపూర్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో జరిగే శ్రీ పెద్దమ్మ తల్లి దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కు రావాలని మాజీ రాష్ట్ర మంత్రివర్యులు ప్రస్తుత బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ ను ఆదివారం రోజు మాజీ ఎంపిటిసి బింగి భాస్కర్ ఆధ్వర్యంలో ఆహ్వానం పత్రికను అందించడం జరిగింది. ఈనెల 7 8 9 న నిర్వహించే విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రావాలని కోరారు. వారు వెంటనే స్పందించి విగ్రహ ప్రతిష్ట తప్పకుండ వస్తానని అన్నారని పిలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిమ్మరాశీరెడ్డి, తాడూరి నాగరాజు, కొడారి రమేష్, బలిజ గూడెం కిష్టయ్య, భిక్కనూర్ ఐలయ్య,నాగారం రమణ మెట్టు మహేష్,నర్సల్లా కనకయ్య,శ్రీపతి పెద్దిరాజు, మెట్టు జాంగిర్, మెట్టు లక్ష్మణ్, చేవెళ్ల భాస్కర్, శ్రీపతి కిషన్, ఎర్రోళ్ల శీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సరోజనమ్మ మృతికి సంతాపం



**నడిగూడెం, జూలై 05(మీడియా టుడే)–:** మండలంలోని రామాపురం గ్రామ సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి తల్లి బూత్కూరి సరోజనమ్మ మృతి చెందడంతో మృతురాలి కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే నలమాధ పద్మావతి రెడ్డి పరామర్శించి పార్థివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు . కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె మృతి పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొక్క బిక్షపతి గారు సింగిల్ విండో చైర్మన్ కొల్లు రామారావు మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, మండల లోని పలు గ్రామ సర్పంచులు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరై మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

**నడిగూడెం, జూలై 05(మీడియా టుడే)-:**



సూర్యాపేట జిల్లా నడిగూడెం. మండలం తెల్లబల్లి గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 ల సవత్సరశీ లో విద్య ను అభ్యసించిన టువంటి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆనాటి రోజుల్లో విద్యను బోదిశీచిన గురువులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రభించారు. తదనంతరం గురువు లకు శాల్వాలు కప్పి పుష్పగుచ్చాలతో సత్కరించారు. తదుపరి కార్యక్రమం వారి పాత అనుభవాలు స్కూల్ రోజుల్లో జరిగిన సంఘటనలు విద్యను అభ్యసించిన గురువులు మధ్య జరిగిన జ్ఞాపకాలు గుర్తు చేసుకొ న్నారు.బాగా చదువుకొని కొలువులు సాధించిన విధ్యా ర్థులను అభినందించారు.కార్యక్రమాన్ని ముగించారు.

## ఏటూరునాగారంలో ఓటర్ల ఫామ్స్ నమోదు కార్యక్రమం

### హాజరైన ఎంఆర్ఓ, బీజేపీ నాయకులు

**ములుగు జిల్లా ఏటూరునాగారం, జూలై05(మీడియా టుడే)**



మండల కేంద్రంలోని 49వ బూత్‌లో ఓటర్ల ఫామ్స్ ఫిల్లింగ్ (నమోదు) కార్యక్రమం ఆదివారం ముమ్మరంగా సాగింది. బూత్ స్థాయి ఏజెంట్ (బి ఎల్ ఏ ) బావిలాల జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక మండల రెవెన్యూ అధికారి (ఎం ఆర్ ఓ) ముఖ్య అతిథిగా హాజరై, ఫారాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు .అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఫారాలను ఎలాంటి తప్పులు లేకుండా భర్తీ చేయాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.బీజేపీ శ్రేణుల పర్యవేక్షణ:మండల బూత్ బి ఎల్ ఏ ల పర్యవేక్షణలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి, మండల ప్రధాన కార్యదర్శి కర్నే సంపత్లు ప్రత్యేకంగా హాజరయ్యారు. ఓటర్ల నమోదు ప్రక్రియ సజావుగా సాగేలా వారు దగ్గరుండి చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు

## ములుగు జిల్లా కేంద్రంలో గానుగ నూనె మిల్లు ప్రారంభించిన మంత్రి సీతక్క


ములుగు మున్సిపాలిటీ జూలై05(మీడియా టుడే)



ములుగు జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో కందికొండ రమేష్ గారు నూతనంగా ఏర్పాటు చేస్తున్న గానుగ నూనె ముల్లును రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారుములుగు జిల్లాలో గానుగ నూనె మిల్లు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని గానుగ నూనె ఆరోగ్యానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని వారు ప్రారంభిస్తున్న వ్యాపారంలో ఉన్నతంగా రాణించి ఎదగాలని వారికి శుభాకాంక్షలు తెలిపారుఆదివారం మార్కెట్ లో అంగడి సందర్భంగా మంత్రి సీతక్క గారు కురకాయల వ్యాపారులతో సరదాగా మాట్లాడి తాజా కూరగాయలు తీసుకున్నారుఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు,మండల పార్టీ అధ్యక్షుడు ముశినేపల్లి కుమార్ గౌడ్,మాజీ ఎంపీటీసీ ఇమ్మడి రాజు యాదవ్,సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పలు వివాహకార్యకములో పాలుగోన్నా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 05న్యూస్,**



ఈరోజు కొంగరకలన్ లోని కల్వకోలు లక్ష్మీ దేవమ్మ గార్డెన్స్ లో జరిగిన సరిత మరియు రమేష్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి మరియు యాచారం బొంగులూరు గేట్ మరియు మల్లాపూర్ ఇంక్కా కొన్ని వివాహకార్యక్రమంలో పాలుగొని వధువు వరులను అశ్వరిధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి గారు మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నాయకులు తదితరులు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### హాస్టల్ లో మొక్కలు నాటిన కృష్ణమూర్తి



**మంథని జూలై 05 (మీడియా టుడే) :**

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతని పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని నీటి వనరులను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని పర్యావరణ అవార్డు గ్రహీత గట్టు కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం గురుకుల విద్యార్థుల హాస్టల్ లో విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ఈ కార్యక్రమం నిరంతరంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పర్యావరణ ప్రేమికులు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగిగా కృష్ణమూర్తి మంథని పట్టణంలోని అనేక ప్రాంతాల్లో వెయ్యికి పైగా మొక్కలు నాటారని అలాగే నాటిన మొక్కల పర్యవేక్షణ కూడా చూస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటపాటి రుక్మారావుకు “స్తంభాద్రి స్ఫూర్తి పురస్కారం--2026”



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** లలిత కళా సమాఖ్య మరియు మొగిలి ఎంటర్టైన్మెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో సామాజిక సేవ, విద్యాభివృద్ధి మరియు ప్రభుత్వ సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకు ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, బాలుర హాస్టల్--బి, ఖమ్మం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (గ్రేడ్--×) కోటపాటి రుక్మారావుకు ప్రతిష్ఠాత్మకమైన “స్తంభాద్రిస్ఫూర్తిపురస్కారం-- 2026”ను ఘనంగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో కోటపాటి రుక్మారావు అందిస్తున్న సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. అవార్డు స్వీకరించిన అనంతరం కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు లభించిన గొప్ప గుర్తింపని, అదే సమయంలో సమాజం పట్ల మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ పురస్కారానికి తనను ఎంపిక చేసిన లలిత కళా సమాఖ్య మరియు మొగిలి ఎంటర్టైన్మెంట్స్ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత నిబద్ధతతో సేవలందిస్తానని పేర్కొన్నారు. అనంతరం అవార్డు వచ్చిన సందర్భంగా హాస్టల్ విద్యార్థులు ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు, సామాజిక వేత్తలు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలోప్రజలు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినంది ంచారు.

# పరిమితికి మించి వైద్యం చేయొద్దు

**-గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి**

**-నెల్లికుదురు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పిట్టల**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

గ్రామీణ ప్రాంతాలలో వైద్యం చేసే గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేయొద్దని కేవలం ప్రాథమిక వైద్యానికి పరిమితం కావాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైననెల్లికుదురులో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్రం ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు పరిమితికి లోబడి ప్రాథమిక వైద్యం మాత్రమే చేసి ఏదైనా అత్యవసరమైతే ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రికి సంబంధిత రోగిని తరలించాలన్నారు .సంఘ నిబంధనలు పాటిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యులు గీరగాని శ్రీధర్,భూపతి సుధాకర్,ఆకుల యాకాంత,తడుక కుమారస్వామి,అవుల వెంకటేశ్వర్లు,కాలేరు వినయ్,అకుల ముఖేష్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్,



ఉమ్మడి జిల్లా బాధ్యులు కమటం నాగేశ్వరరావు, కురవి,సీరోలు మండలాల అధ్యక్షులు ఆకోజు శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు ఎస్ కె.యాకూబ్ ,శ్రీనివాసాచారి (నల్లెల్ల) ,గాదె గోపి ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి : పడమటి జగన్మోహన్ రెడ్డి



**మీడియా టుడే వలిగొండ జూలై : 05**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన గంగాపురం భాస్కర్ గౌడ్ బాలమణిల కుమార్తె శివాని భాను ప్రసాద్ గౌడ్ ల వివాహ మహోత్సవ కార్యక్రమం ఆదివారం రోజు ఎస్ వి ఎస్ నీల కన్వెన్షన్ హాల్ దివ్య బాల విద్యాలయం ముందు అనాజిపురం గ్రామం భువనగిరి యందు జరిగిన వివాహ మహోత్సవ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి జిల్లా భాజపా నాయకులు మంద నరసింహ ముదిరాజ్, బందారపు రాములు కొత్త రామచందర్ యాదవ్ సోలిపురం జనార్ధన్ రెడ్డి సంగెం గ్రామం మాజీ ఉపసర్పంచ్ గంగాపురం లాలయ్య గౌడ్ గంగాపురం వెంకటేష్ గౌడ్ గంగాపురం నరేష్ మాజీ వార్డ్ మెంబర్ గంగాపురం రవి బొడిగె లింగస్వామి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నాచారం, హెచ్ఎంటీ నగర్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన సాయిజెన్ శేఖర్

**- ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్‌లో పాల్గొనాలని పిలుపు**

**- ఓటరు జాబితాలో లోపాలపై ఆందోళన వ్యక్తం**

**- బీఎల్‌వోలకు చిరునామాల గుర్తింపులో ఇబ్బందులు**

**ఉప్పల్, జూలై 5 (మీడియా టుడే ప్రతినిధి):**

నాచారం, హెచ్ఎంటీ నగర్ డివిజన్లలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును పరిరక్షించుకోవాలంటే ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించాలని కోరారు. శ్రీ రాఘవేంద్ర నగర్‌లోని కాంక్రీట్ పలాజో అపార్ట్‌మెంట్‌లో బీఎల్‌వోలు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. అయితే ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల పేర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల పరిధిలో నమోదై ఉండటంతో, సంబంధిత బీఎల్‌వో తన పరిధిలోని ఓటర్లకే ఫారాలు అందజేస్తుండటంతో మిగతా ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అలాగే పలుచోట్ల బీఎల్‌వోలకు సరైన చిరునామాలు గుర్తించడం కష్టంగా మారిందని ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ఎన్నికల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విట్టల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, అశోక్‌తో పాటు కాంక్రీట్ పలాజో అపార్ట్‌మెంట్ నివాసితులు పాల్గొన్నారు.




## కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

**- కోదాడ పట్టణంలో ప్రజల భద్రతలో పోలీసు కృషి**

**- భద్రతా చర్యల్లో భాగంగా ఆధునిక విధానాన్ని అనుసరిస్తూ పట్టణాన్ని సెక్టార్లుగా విభజించి రక్షణ కల్పిస్తున్నాం.**

**- ట్రాఫిక్ నియంత్రణకు ఆపరేషన్ రోప్ కార్యక్రమం చేపట్టాం.**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్.**



**కోదాడ, జూలై 05 (మీడియా టుడే)-:**

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదివారం కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ వార్షక తనిఖీ చేయడం జరిగినది. ముందుగా పట్టణ పోలీస్ సిబ్బంది ఎస్పీ గౌరవంతో స్వాగతం తెలిపారు, పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహించిన పోలీసు కావాతును పరిశీలించి, పోలీస్ సిబ్బంది సామాగ్రిని తనిఖీ చేశారు. అనంతరం పోలీసు సిబ్బందితో కలిసి స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలు, వివిధ కేసుల్లో స్వాధీనంలో ఉన్న వాహనాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేసి ఫిర్యాదుల నమోదు, ఫిర్యాదులపై పోలీసు స్పందన ను పరిశీలించారు. స్టేషన్లో నిర్వహిస్తున్న వివిధ రకాల అధికారులను పరిశీలించారు, స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల తీరు, కేసుల దర్యాప్తు ను పరిశీలించారు. కేసుల్లో దర్యాప్తు ఫిర్యాదుల, ఫిర్యాదుల దర్యాప్తును పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వేగవంతమైన పోలీసు సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులపై సమాచారం అందుకున్న వెంటనే బాధితుల ఇండ్లకు వెళ్లి కేసులు నమోదు చేసే డోర్ స్టెప్ ఎఫ్ఐఆర్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. రౌడీలు, షీటర్స్ పై నిగా ఉంచి వారు మళ్లీ నేరాలకు పాల్పడకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణంలో ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ రాత్రింబవళ్లు కృషి చేస్తుంది, సమాజ భద్రత, నేరాలు నివారించడంలో పట్టణ పౌరులు వ్యాపారులు ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎక్కువ మొత్తంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టణంలో ప్రజలకు ప్రజల ఆస్తులకు మెరుగైన భద్రత కల్పించడంలో భాగంగా ఆధునిక పద్ధతులను అవలంబించి పట్టణాన్ని పోలీసు సెక్టార్లుగా విభజించి నిరంతరం పోలీసు గస్తీ, పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణంలో సామాన్య పౌరులకు సామాన్య వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ పునరుద్ధరణ కోసం ఆపరేషన్ రోప్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. రౌడీషీటర్స్ పై ప్రత్యేకంగా ఉంచామని అన్నారు. కోదాడ పట్టణం హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఆనుకొని ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని ప్రయాణ సమయంలో వాహనదారులు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. మన సమాజాన్ని మన పిల్లలను డ్రగ్స్ అనే భూతం పట్టి పీడిస్తుందని గంజాయి లాంటి మత్తు పదార్థాలను పట్టణంలోకి రాకుండా సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని కోరారు. మహిళలు పిల్లల భద్రతలో ప్రాధాన్యమిస్తూ పనిచేస్తున్నామని మహిళలను ఎవరైనా వేదించిన ఇబ్బందులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దుం అలీ, ఎస్ఐ లు అంజి రెడ్డి, సుదీర్, ఉపేందర్ రెడ్డి, మల్సూర్, ఆర్ఎస్ఐ అశోక్, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, ఐటి కోర్ కానిస్టేబుల్ ఆబేద్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**మీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం రోజు మాదాపూర్ మాజీ సర్పంచ్ హరినాయక్ బంధువులు, యాదగిరిగుట్ట పట్టణ ఆవుల ఐలయ్య కూతురు, మరియు శివ -నికిత గుండాల మండలం బ్రాహ్మణపల్లి బాలకృష్ణ -మానస, కళ్యాణి - రాజేశ్వరి, సాయికుమార్ -సౌజన్య మరియు కొమ్మాయిపల్లి గ్రామ బూడిద వారి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు.

మీడియా టుడే
హైదరాబాద్, సోమవారం 6 అక్టోబర్ 2025 మన మీడియా - మన సమాజం
సోమవారం, జూలై 6, 2026

# ప్రజాప్రతినిధుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు పంపారా?

**మీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:**
ప్రజా ప్రతినిధుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు పంపారా సమాజానికి ఆదర్శం ఎక్కడ??"మాటల్లో ఆదర్శాలు... చేతల్లో ప్రైవేటు పాఠాలు" -- నేటి మన విద్యా వ్యవస్థలో కనిపిస్తున్న చేదు నిజం ఇది. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓట్లతో గెలిచి, ప్రభుత్వ అధికారిక పదవులను అనుభవిస్తున్న నాయకులు... తాము అధికారంలో ఉండి నడుపుతున్న ప్రభుత్వ విద్యా వ్యవస్థపైనే తమకు నమ్మకం లేదన్నట్లు ప్రవర్తించడం విచారకరం. సొంత ప్రభుత్వంపై నమ్మకం లేదా? ?ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు బాగున్నాయని, నాణ్యమైన విద్య అందుతుందని బడ్జెట్ సమావేశాల్లో కోట్లాది రూపాయల కేటాయింపుల గురించి మాట్లాడే ప్రజా ప్రతినిధులు... తమ పిల్లల విషయానికి వచ్చేసరికి ప్రైవేట్ పాఠశాలల వైపే ఎందుకు మొగ్గు చూపుతున్నారు? తాము నిర్మిస్తున్న, పర్యవేక్షిస్తున్న వ్యవస్థలపైనే వీళ్లకు నమ్మకం లేదా అనే ప్రశ్న సామాన్య ప్రజల్లో తలెత్తడం సహజం. ఆదర్శంగా నిలవాల్సిన బాధ్యత ఎవరిది ఆచరించి చూపడమే నిజమైన నాయకత్వం. ?ఒక సామాన్యుడు తన పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటే, మొదట ఆ వ్యవస్థపై నమ్మకం కలగాలి. ఆ నమ్మకాన్ని కలిగించాల్సిన బాధ్యత పాలకులపైనే ఉంది.గ్రామ సర్పంచుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే, ఆ పాఠశాలల స్థాయి రాత్రికి రాత్రే మారిపోతుంది. ?పాలకుల పిల్లలు అక్కడ చదువుతుంటే, పాఠశాలల్లో వసతులు ఎలా ఉన్నాయి, ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారనే దానిపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ప్రైవేట్ పాఠశాలలకు పంపితే ఆదర్శం ఎలా అవుతారు? ?పేద, మధ్యతరగతి ప్రజలకు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలు, ఉన్నత వర్గాలకూ, పాలకులకూ ప్రైవేట్ పాఠశాలలు అనే విభజన సమాజంలో విద్యా అసమానతలను మరింత పెంచుతుంది. ఒక ప్రజా ప్రతినిధి తన పిల్లలను కార్పొరేట్ స్కూళ్లకు పంపిస్తూ, సామాన్య ప్రజలను మాత్రం ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళమని చెబితే అది ఎలా ఆదర్శం అవుతుంది? అది కేవలం ప్రచారానికే పరిమితమైన నినాదం అవుతుంది తప్ప, నిజమైన మార్పును తీసుకురాలేదు. వ్యవస్థ మారాలంటే ఏం జరగాలి? ?చట్టపరమైన నిబంధన ప్రభుత్వ జీతాలు, అధికారిక సదుపాయాలు పొందే ప్రతి ప్రజా ప్రతినిధి, ప్రభుత్వ ఉన్నతాధికారి తమ పిల్లలను కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలనే నిబంధన రావాలి.?బాధ్యతాయుత పర్యవేక్షణ పాలకుల పిల్లలు కూడా సామాన్యుల పిల్లలతో కలిసి ఒకే బెంచ్‌పై కూర్చుని చదివినప్పుడే... విద్యా వ్యవస్థలో నిజమైన సమానత్వంఅంటున్న కాకళ్ళ నవీన్.

# పీఈఎల్ వేతన ఒప్పందం చరిత్ర సృష్టించేలా సాధించాం

## పీఈఎల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి



**మీడియా టుడే, జూలై 05/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ లిమిటెడ్(పీఈఎల్) వేతన ఒప్పందాన్ని చరిత్ర సృష్టించేలా సాధించామని పీఈఎల్ విభాగం టీఆర్ఎస్కేవీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ యాజమాన్యంతో బీఎంఎస్ కార్మిక సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, ఇతర కార్మికులతో కలిసి గేట్ మీటింగ్ నిర్వహించి, వేతన ఒప్పందాన్ని కుదిర్చినట్లు తెలిపారు. కార్మిక సంఘాలు, పీఈఎల్ కంపెనీ కార్మికులు మెచ్చేలా అద్భుతమైన వేతన ఒప్పందం సాధించామని ఆనందం వ్యక్తం చేశారు. సీనియర్ కార్మికుల ప్రస్తుత వేతనంపై రూ.8,883 అదనంగా పెంచినట్లు తెలిపారు. గతంలో వీడీఏ రూ.8.80 ఉండగా వీటిపై మరో 20 పైసలు పెంచి రూ. 9 చేశామన్నారు. కార్మికుల బీమా చెల్లింపు రూ.4,000 ఉండగా వీటిని రూ. 5వేలకు పెంచా మన్నారు. కార్మికుడు ఏ ఇన్సూరెన్స్ కంపెనీలో బీమా చేసుకున్నా ఆ కంపెనీకి రూ. 5వేలు ఇస్తారన్నారు. వీటితో పాటు కార్మికులకు మెయింటెనెన్స్ అలవెన్స్ రూ.50, స్టాఫ్ అల వెన్స్ రూ. 50 ఇతర విభాగాలకు రూ.25 అలవెన్స్ చేశామన్నారు. కంపెనీలో పనిచేసే ప్రతి కార్మికుడికి ఇతర సౌకర్యాలు కల్పించామని ఆయన చెప్పారు. కంపెనీ కార్మికుడు నెల మొదటి వారంలో ఉద్యోగ విరమణ చేస్తేఏ ఆ నెల వేతనం మొత్తం చెల్లిస్తాన్నారు. కంపెనీ గుర్తింపు సంఘంగా టీఆర్ఎస్ కేవీ గెలుపొందిన అనంతరం మూడు వేతన ఒప్పందాలు చేశామని, 3వ వేతన ఒప్పందాన్ని కనీవిని ఎరుగని రీతిలో చేశామన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా కార్మికుల పక్షానే ఉంటామన్నారు. కార్మికల రావాల్సిన హక్కులను సాధించేందుకు ముందు వరుసలో ఉంటామన్నారు. గతంలో గుర్తింపు సంఘాలు ఏనాడూ ఇంతటి స్థాయిలో వేతన ఒప్పందం చేయలేదన్నారు. ప్రతి కార్మికుడి సంక్షేమమే ధ్యేయమని అన్నారు. మహిళా కార్మికులకు పనిభారం లేకుండా చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించామన్నారు. వేతన ఒప్పందానికి సహక రించిన సీఐటీయూ, ఐఎన్టీయూసీ, టీఆర్ఎస్కేవీ, టీఎన్టీయూసీ సంఘం నాయకులు, కార్మికులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గొప్ప వేతన ఒప్పం దాన్ని తీసుకువచ్చిన టీఆర్ఎస్కేవీ అధ్యక్షుడు గొంగిడి మహేందర్‌రెడ్డిని కార్మి కులు గజమాలతో సత్కరించారు.

## మహిళా సమైక్య గ్రామ శాఖ సమావేశానికి హాజరు అయిన

# మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన

**చిలుకూరు :-జూలై 5(మీడియా టుడే )**
చిలుకూరు మండలంలోని జెర్రీ పోతుల గూడెంలో భారత మహిళా సమైక్య ( చీఖీ×ఔ) గ్రామ శాఖ సమావేశానికి హాజరై సమావేశంలో ఉస్తేల సృజన రాష్ట్ర మహిళా సమైక్య అధ్యక్షురాలు మాట్లాడుతూ దేశంలో మహిళలకు సరైన భద్రతా లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా మహిళలకు భద్రతకు సంబంధించినచట్టాలు తీసుకొచ్చి న్యాయం చేయాలని ప్రతినిత్యం సమాజంలో మహిళలపై అత్యాచారాలు లైంగిక వేధింపులు మానభంగాలు అవమానాలు జరుగుచున్నవి ఇలాంటివి పునరావతం కాకుండా ప్రభుత్వాలు బాధ్యతగా పనిచేసినప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుంది అన్నారు మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవర మల్లేశ్వరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సును పునరుద్దించాలి ప్రతి మహిళలకు 2500 రూపాయలు అర్హులైన పేదలకు ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వృద్ధాప్య వితంతు వికలాంగు ఒంటరి శ్రీల పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని అంతర్రాష్ట్ర మార్కెట్లో బ్యారల్ రేటు తగ్గిన పెట్రోల్ రేటు తగ్గడం లేదని నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశానికి అంటుతున్నాయి దాని వలన ప్రజలు ఏం కొనేటట్టు లేదు నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీ చిలుకూరు మండల అధ్యక్షురాలు రేమిడాల జయసుధ సర్పంచ్ గుగులోతు లలిత రమేష్ ఉపసర్పంచ్ ఉర్దండు దుర్గమ్మ నారాయణ



పాల్గొన్నారు మహిళా సమైక్య నూతన అధ్యక్షురాలుగా నంద్యాల ఉషా లక్ష్మి ఉపాధ్యక్షురాలుగా రణబోతు అనిత శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి అనంతు పుష్పలత సహాయ కార్యదర్శి కాంపాటి నాగమణి కోశాధికారి వజ్రపు స్వప్న కార్యవర్గ సభ్యులు రణ పంగు శైలజ గినికెల యశోద రెడపంగు హైమావతి గౌరవ సలహాదారులుగా గుగులోతు లలిత ఉద్దండు దుర్గమ్మ

# భూ వికేంద్రీకరణే దేశాభివృద్ధికి పునాది

**భూ సీలింగ్ చట్టాల సమీక్షతో భూమిలేని పేదలకు హక్కులు కల్పించాలి**

**కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నాటి క్విట్ ఇండియా స్ఫూర్తితో**


**ఆగస్టు 10న దేశవ్యాప్తంగా " జైల్ భరో " కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

**అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్**

**మీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:**
భూ వికేంద్రీకరణే దేశాభివృద్ధికి పునాదని, భూ సీలింగ్ చట్టాల సమీక్షతో భూమిలేని పేదలకు హక్కులు కల్పించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ జరగాలని, కౌలుదారులకు హక్కులు కల్పించాలని, జి రామ్ జి చట్టం రద్దు చేయాలని, పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్ల్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, కార్పొరేట్ దోపిడీని అరికట్టాలని, ప్రజా హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న " జైల్ భరో " కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు, కార్మికులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలు కమ్యూనిస్టుల నాయకత్వంలో చారిత్రక పోరాటాన్ని సాగించారని తెలిపారు. ఆ పోరాటం వల్ల భూ సంస్కరణలపై చర్చ ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ భూమి కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండడం ఆందోళనకరమన్నారు.ప్రస్తుతం అమలులో ఉన్న భూ గరిష్ట పరిమితి (ల్యాండ్ సీలింగ్) చట్టాలను సమూలంగా పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో సాగునీటి వసతులు లేని పరిస్థితుల్లో ఒక కుటుంబానికి పెద్ద ఎత్తున భూమి కలిగి ఉండేందుకు అవకాశం కల్పించారని, అయితే ఇప్పుడు ప్రాజెక్టులు, సాగునీటి సదుపాయాలు పెరిగిన పరిస్థితుల్లో అదే విధానాన్ని కొనసాగించడం సమంజసం కాదన్నారు. అసైన్‌మెంట్ భూములను సాగు చేస్తున్న వారికి పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. కౌలుదారులకు కూడా రైతు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.దేశ ఆర్థికాభివృద్ధి భారీ నగరాల నిర్మాణంతో కాకుండా ప్రజల కొనుగోలు శక్తి పెరగడం ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. అందుకు భూ వికేంద్రీకరణ తప్పనిసరి అని అన్నారు. ఈ అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఆగస్టు 10న " జైల్ భరో " కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు.కార్పొరేట్ సంస్థలు దేశ సహజ వనరులను క్రమంగా తమ ఆధీనంలోకి తీసుకుంటున్నాయని విమర్శించారు. ఒకప్పుడు ఈస్ట్ ఇండియా కంపెనీ దేశ సంపదను దోచుకెళ్లిందని, నేడు స్వదేశీ పేరుతో పనిచేస్తున్న పెద్ద కార్పొరేట్ సంస్థలు విదేశీ పెట్టుబడిదారులతో కలిసి అదే తరహా దోపిడీని కొనసాగిస్తున్నాయని ఆరోపించారు.ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో సుమారు 40 లక్షల మంది క్రియాశీల జాబ్ కార్డు కలిగిన కార్మికులు ఉన్నారని వారికి ఉపాధి కల్పించేందుకు కనీసం రూ.5,000 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని కోరారు. కేంద్రం అమలు చేస్తున్న ఆన్‌లైన్ హాజరు, రోజుకు రెండుసార్లు హాజరు నమోదు వంటి నిబంధనలు కార్మికులకు ఇబ్బందికరంగా మారాయని వాటిని వెంటనే ఉపసంహరించాలన్నారు. గ్రామాలను కేవలం కాగితాలపై పట్టణాలుగా ప్రకటిస్తూ తగిన మౌలిక వసతులు కల్పించడం లేదని ఆయన విమర్శించారు. దీనివల్ల గ్రామీణ ప్రజలు ఉపాధి హామీ పథకం వంటి కీలక సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను కోల్పోతున్నారని తెలిపారు.రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసే చర్యలు నూతన విద్యా విధానంలో భాగమేనని తెలిపారు అన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నట్లు కనిపించినప్పటికీ అమలులో మాత్రం అదే విధానాలను అనుసరిస్తున్నారని వారు ఆరోపించారు. కార్మికుల పని గంటల పెంపు, అసైన్‌మెంట్ భూముల అంశం వంటి నిర్ణయాలు కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు.రిజర్వేషన్లు, దళితులు, గిరిజనుల హక్కుల అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం మరింత చొరవ చూపాలని ఆయన కోరారు. అలాగే వ్యవసాయ కార్మికులపై ప్రభావం చూపే ' క్రాప్ హాలిడే ' విధానాన్ని పునఃపరిశీలించి ఆ రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.భూమి , ఉపాధి , విద్య , సామాజిక న్యాయం , రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ప్రజలందరినీ సంఘటితం చేస్తూ ఆగస్టు 10న నిర్వహించే ' జైల్ భరో ' కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వెంకట్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జల్లెల పెంటయ్య , కొండమడుగు నర్సింహ్మా , తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు పాల్గొన్నారు.



## ఇల్లు గుల్ల చేసిన దొంగలు

**మీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో కొలిపాక చశీద్ర శేఖర్ ఇంట్లో సుమారు 20తులాల వెండి వంట సామాగ్రి (గిన్నెలు)తో సహా ఇల్లు గుల్ల చేసిన గుర్తుతెలియని వ్యక్తులు.

## ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 ం అడ్మిషన్లు

### ఇది ప్రభుత్వ విద్యా విధానాల విజయం



**మీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి 100 మందికి పైన విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారని తెలియజేయడానికి చాలా గర్వంగా ఉంది...గతంలో ప్రభుత్వ పాఠశాలల వైపు ఎవరు ఋచూడని పరిస్థితి నుండి, ఈరోజు తల్లిదండ్రులు స్వచ్ఛందంగా తమ పిల్లల్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పిస్తున్నారంటే అది రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విద్యా సంస్కరణలకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వం సమయానికి అందిస్తున్న ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, మౌలిక సదుపాయాల కల్పనఖాన్ వల్ల పేద, మధ్యతరగతి ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగింది.ఈ రికార్డు స్థాయి అడ్మిషన్లకు కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి, జిల్లా యంత్రాంగానికి నా కృతజ్ఞతలు...అదే సమయంలో పిల్లల్ని సొంత బిడ్డల్లా చూసుకుంటూ, నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బందికి నా ప్రత్యేక అభినందనలు. మీ కష్టమే ఈ విజయానికి మూలం.ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడానికి ఎన్ఎస్యూఐ తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలియజేస్తున్నాను అని ఎన్ఎస్యూఐ ఆత్మకూరు (ఎం) పట్టణ అధ్యక్షుడు తెలిపారు.

## యూరియా బుకింగ్ యాప్లో స్వల్ప మార్పులు

**మీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో రైతులు యూరియా బుకింగ్ యాప్ సమాచారం గురించి తెలియజేయడం జరిగింది.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్టేట్ యాప్ లో యూరియా బుకింగ్‌లకు సంబంధించిన క్రింది మార్పులు అమల్లోకి తీసుకురాబడ్డాయి.(1).దశలవారీ అర్హత,(2)రెండు ఎకరాల వరకు -- ఒకేసారి మ యూరియా బుకింగ్.(2)రెండు నుంచి 5 ఎకరాల వరకు 2 దశల్లో యూరియా బుకింగ్.()ఐదు ఎకరాలు5 ఎకరాల కంటే ఎక్కువ -- 3 దశల్లో (40% : 30% : 30%) యూరియా బుకింగ్.(2).రెండు యూరియా బుకింగ్‌ల మధ్య కనీస వ్యవధి 20 రోజులుగా నిర్ణయించబడింది.(ఇంతకు ముందు 15 రోజులు) పై మార్పులు ఈ రోజు నుంచి జరిగే యూరియా బుకింగ్‌లకు వర్తిస్తాయి అని వారు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.0

## ఆటస్థలాలను ముచ్చట్లు పెట్టుకునే గడ్డి పార్కులుగా మారుస్తున్న దుర్మార్గులకు బుద్ధి చెప్పండి

**మీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:**
పిల్లల ఆవేదనను అర్థం చేసుకోండి.....ఆటస్థలాలను ముచ్చట్లు పెట్టుకునే గడ్డి పార్కులుగా మారుస్తున్న దుర్మార్గులకు బుద్ధి చెప్పండి.....పిల్లల శారీరక ఆరోగ్యానికి ఆటస్థలాలు చాలా ముఖ్యం.మానసిక ఆనందం కోసం పబ్లిక్ లైబ్రరీలు అత్యవసరం.ఆటస్థలాలు, లైబ్రరీలు బడిలో లేవు.... బజారులో లేవు.....ఆటలపై , అక్షరాలపై అవగాహన ఉన్న ముఖ్యమంత్రి రెండింటిని పునరుద్ధరించాలి.పిల్లల హక్కులను కాలరాస్తున్న వారిని శిక్షించాలి. పిల్లల హక్కులను కాపాడటం కోసం శాసనమండలిలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఉన్నప్పుడు విద్యార్థుల ఎమ్మెల్సీలు ఎందుకు ఉండకూడదు ? అనే ప్రశ్న తలేత్తుతుంది. ప్రశ్నించండి.సాధించండి.. సాధించేవరకు పోరాడండి అంటున్న వందేమాతరం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి యడ్మ మాధవ రెడ్డి.సెల్ నెంబర్:9440788282.

## స్పెషల్ ఇంటెసివ్ రివిజన్ (సర్ ) పనులను అన్ని మండలాల్లో పర్యవేక్షిస్తున్న ఆర్డిఓ సూర్యనారాయణ



**చిలుకూరు :- జూలై 5(మీడియా టుడే )**
చిలుకూరు లో సర్ సర్వేను పరిశీలిస్తున్న కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ ఓటర్ ఇంటి వద్దనే ఆన్ లైన్ చేయాలి చిలుకూరు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ను బీఎల్ఎలు ఏలాంటి తప్పులులేకుండా ఓటర్ ఇంటి వద్ద నే ఆన్ లైన్ చేయాలని. కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రం లో జరుగుతున్న సర్ సర్వేను ఆయన ఫీల్డ్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్ ఓలు శిక్షణలో నేర్చుకున్న విషయాలను పూర్తి స్థాయిలో అవగాహన చేసుకొని సర్వేను ఏలాంటి తప్పులు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు వచ్చేలా చూడాలని అన్నారు. ఎన్యూమరేషన్ ఫారమ్స్ పంపిణీ వెంటనే పూర్తి చేసి, యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, మాస్టర్ ట్రైనర్ చందా శ్రీనివాస్,ఆర్ ఐ లు మంత్రిప్రగడ సీతరామచందర్రావు, శ్వేత బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యశ్రీ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మరమ్మతు పనులకు శ్రీకారం



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 5 :**
అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని దివ్యశ్రీ కాలనీలో కాలనీవాసులు సొంత నిధులతో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మరమ్మతు పనులను అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీవాసులు తమ సమస్యల పరిష్కారం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సొంత నిధులతో డ్రైనేజీ మరమ్మతు పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రతి కాలనీలో నివాసితులు ఐక్యంగా ఉండి, కాలనీ నిధులను అదే కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు వినియోగించేలా చర్యలు తీసుకుంటే భావితరాలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు ఇతర కాలనీలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వసూలు , లక్ష్మీ కత్, చుక్క రెడ్డి, రామ్ చేద్రా రెడ్డి, కృష్ణ యాదవ్, శ్రీధర్, మస్తాన్, రాము, సురేష్ నాయక్, కాలనీ అధ్యక్షులు సుఖేష్, కాలనీ పాలకవర్గం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


# ముఖ్యమంత్రి అధికారాలకు మూలం ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వులు కాదు

**భారత రాజ్యాంగమే - గంజి శ్రీనివాసరావు**

**RTI ద్వారా వెలుగులోకి వచ్చిన అరుదైన సమాచారం**

**- తెలంగాణ ముఖ్యమంత్రి అధికారాలపై Telangana CMO సమాధానం**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 05:** తెలంగాణలోని మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు, అధికారులు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు మరియు సాధారణ ప్రజలకు కూడా పెద్దగా తెలియని ఒక ముఖ్యమైన సమాచారం =ు× ద్వారా వెలుగులోకి వచ్చింది.గంజి శ్రీనివాసరావు, తెలంగాణ ముఖ్యమంత్రి విధులు, బాధ్యతలు మరియు అధికారాలకు సంబంధించిన ప్రత్యేక ఉత్తర్వులు, చట్టాలు లేదా సర్క్యులర్లు ఏమైనా ఉన్నాయా అని హైదరాబాద్‌లోని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయాన్ని (జమీా) =ు× ద్వారా ప్రశ్నించారు.దీనికి స్పందించిన ప్రజా సమాచార అధికారి (గ్రా×ూ) ఆశ్చర్యకరమైన సమాధానం ఇచ్చారు. ముఖ్యమంత్రి విధులు, బాధ్యతలు, అధికారాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎలాంటి ఉత్తర్వులు, చట్టాలు లేదా సర్క్యులర్లు జారీ చేయలేదని, ముఖ్యమంత్రి భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన అధికారాల ప్రకారమే పనిచేస్తారని తెలిపారు.అంటే ముఖ్యమంత్రి అధికారాలకు మూలం ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వులు కాదు, భారత రాజ్యాంగమే అని ఈ =ు× సమాధానం స్పష్టం చేస్తోంది. రాజ్యాంగంలోని -ూతీఱషశ్రీవ 167 ముఖ్యమంత్రి యొక్క కొన్ని రాజ్యాంగబద్ధ విధులను పేర్కొంటుంది.


GOVERNMENT OF TELANGANA
CHIEF MINISTER'S OFFICE

Letter No.88/ PAGB/RTI /2019-1 Dt.26-3-2019.

From
The Public Information Officer &
Assistant Secretary to CM,
Chief Minister's Office,
Telangana State Secretariat,
Hyderabad - 500 022.

To
Sri G. Srinivasa Rao,
H.No. 13-9, GF-3,
P&T Colony, Dilsukhnagar,
Hyderabad - 500 060,
Telangana.

Sir,

Sub:- RTI Act, 2005 - Application of Sri G. Srinivasa Rao, Hyderabad - Seeking certain information under RTI Act - Rejected - Reg.

Ref:- From the Public Information Officer, Telangana Legislative Secretariat, Hyderabad Lr.No.11/RTI/2019, Dt:13.3.2019 along with a copy of RTI application of Sri G. Srinivasa Rao, Hyderabad dt: 1-3-2019 and enclosure received on 19-3-2019.

With reference to your RTI application received in the reference cited, I am to inform that inresect of duties, responsibilities and powers of the Hon'ble Chief Minister of Telangana, no special orders/acts/circulars are issued by the State Government. However, the Hon'ble Chief Minister functions according to the powers vested with the Constitution of India.

Yours faithfully,

Public Information Officer &
Assistant Secretary to CM.

# జూలై 12న ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం

**కొత్తగూడెంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ ప్రకటన**

**భారీగా పాల్గొనాలని మిర్యాల రామకృష్ణ పిలుపు**

**కొత్తగూడెం: జూలై 5 వినోద్ మీడియా టుడే** జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ నెల 12న కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ మిర్యాల రామకృష్ణ తెలిపారు. ఆదివారం జీఎస్ఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జనసేన కార్యకర్తలు, వీర మహిళలు, యువజన నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు జిల్లాలో పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చేపట్టనున్న కార్యక్రమాలను ప్రకటిస్తారని తెలిపారు. అలాగే పలువురు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరనున్నట్లు వెల్లడించారు. సమావేశం విజయవంతానికి అన్ని మండలాలు, పట్టణాల నుంచి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం ఆత్మీయ సమావేశానికి సంబంధించిన ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ విలేకరుల సమావేశంలో జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు రాము యాదవ్, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ నరేష్, కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు సాజిద్, యువజన నాయకుడు పుదారి శ్యామ్, చిరంజీవి ఫ్యాన్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విల్సన్ బాబు, జనసేన నాయకుడు శ్యామ్, పాల్వంచ మండల ఇంచార్జ్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# సర్-2026 ఇంటింటి సర్వేలో ప్రజల భాగస్వామ్యం కీలకం:కాంగ్రెసు సేవాదళ్


మీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:

స్వచ్ఛమైన,ఖచ్చితమైన మరియు నవీకరణలను ఓటరు జాబితా కోసం సర్-2026 ఇంటింటి సర్వేలో ప్రజల భాగస్వామ్యం కీలకం.కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం భువనగిరి పట్టణ కేంద్రంలో వార్డులలో బూత్ నెంబర్ 68 సంజీవ్ నగర్ హనుమాన్వాడ,ఆర్బి నగర్ బూత్ ప్రాంతంలో సర్ ఎన్యూమరేషన్ ఫారాల వార్డు సూపర్వైజర్ సీనియర్ అసిస్టెంట్ లోకేందర్ రెడ్డి,బిఎల్ఓ అలివేలు మంగ,ఎన్యూమ రేషన్ అధికారి ఫారం ఇంటింటికి తిరిగి ఫారం నింపడం జరుగుతుంది. ఇంటింటికి తిరిగి మరియు బిఎల్ఎ కాంగ్రెసు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి పారం ఇంటింటికి ప్రజలతో భాగస్వామ్యం సమాచారం నింపే విధానం తెలియడం జరిగింది.సమస్య ఉంటే ఫోన్ చేయండి అలాగే కాంగ్రెస్ పార్టీ తరపున అందుబాటులో ఉంటామనీ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కొత్త ఓటు నమోదు చేసుకోవాలి.ఓటు హక్కు కొరకు ఫామ్ 6 వినియోగించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిట్టల సునీత, 18 వ వార్డు నాయకుడు లక్ష్మీ నారాయణ దేవాలయం ధర్మకర్త కానుగంటి ప్రేమ్ కుమార్, మహేష్, పట్టణ అధ్యక్షులు డా, ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ బస్టాండు కంపు కంపు

**- సిపిఎం జిల్లా కమిటీ సందర్శన - వినతి పత్రం**

**- అను నిత్యం రద్దీగా బస్టాండ్- అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం.**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి. జూలై05(మీడియా టుడే):-** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర లోని బస్టాండ్ లో సిపిఎం బృందం ఆదివారం సందర్శించి బస్టాండ్ లో నెలకొన్న పలు సమస్యలను తెలుసుకున్నారు. నూతనంగా నిర్మించిన కాంప్లెక్స్ క్రింద త్రాగుబోతులకు అడ్డాగా మారిందని, వ్యభిచారానికి నిలయంగా ఉందని, బస్టాండ్ ఆవరణ అంతా అపరిశుభ్రత దుర్వాసన దుర్గంధంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రధాన ఎంట్రెన్స్ మార్గంలో మరుగుదొడ్ల నుండి నుండి బాత్రూంలో నుండి కుల్లిననీళ్లు బయటకు వచ్చి దుర్వాసన వెదజల్లుతున్నదని, ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్లడానికి ఆటోలు నీళ్లు నిలవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండ్ లో ప్రయాణికులు కొద్దిసేపు నిలిచి ఉండడానికి కూడా దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని. బస్టాండ్ మొత్తం గుంతల మయంగా మారిందని, ప్రయాణికులు జగ్జీవన్నగర్ గోడవైపు, అంబేద్కర్ నగర్ వైపు బహిరంగ మూత్ర విసర్జన వల్ల విపరీతమైన దుర్గంధం, వాసనతో చుట్టుముట్టు కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని, శిథిలావస్థలో ఉన్న మూత్రశాలలు తీసివేయాలని, బహిరంగ మూత్ర విసర్జన ,మలవిసర్జన వల్ల చుట్టుముట్టు ప్రజలు ప్రయాణికులు దుర్గంధంతో ఇబ్బందులకు గురవుతున్నారని. బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులు రోగాల బారిన పడే రకంగా బస్టాండ్ లో వాతావరణం కలదని ,బస్టాండ్ లోని మూత్రశాలలు మరుగుదొడ్లు క్లీనింగ్ లేక మూత్ర విసర్జన మలమూత్రాలు చేయలేక ప్రయాణికులు ముక్కు మూసుకొని బయటికి వస్తున్నారని, ప్రయాణికులు సిపిఎం బృందానికి తెలిపారు. బస్టాండ్ వాతావరణం అంతా దుర్గంధం వెదజల్లుతున్నదని, బస్టాండ్ లోని క్యాంటీన్ నుండి వెలువడే మురికి నీరు బస్టాండ్ లోనే నిల్వ ఉంటుందని, మురికి కాలువలు నిండిపోయి నీళ్లు పోవడానికి లేకుండా బయటకి ఉబ్బి వస్తున్నాయని వర్షపు నీళ్లు మురికి నీళ్లు కలిసి దుర్గందానికి మూలంగా ఉన్నాయని, గుంతల మయమైన బస్టాండు ప్రమాదాలకు నిలయంగా మారిందని ,బస్టాండ్ ముందు వందల ఆటోల నిలవడం వల్ల ట్రాఫిక్ సమస్య కూడా ఏర్పడుతుందని, రేవా హోటల్ ముందు ఆటోల నిలుపుల నిలపడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడి బస్సులు రాకపోకల కూడా ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు చుట్టుముట్టు వ్యాపారులు వాపోయారని, ఆర్టీసీ యాజమాన్యం, ట్రాఫిక్ పోలీసులు, రెవెన్యూ డిపార్ట్మెంట్, సివిల్ పోలీసులు బస్టాండ్ ను సందర్శించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, సీనియర్ నాయకులు కమరలి, వరదగాలన్న, రాజ్ కుమార్ ,భాస్కర్, రవి ,కృష్ణ ,ఎల్లప్ప ఖయ్యూం తదితరులు బృందంగా పరిశీలించి అనంతరం ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కంట్రోలర్ ఆంజనే యులుకు అందించి వారం రోజుల లోపల సమస్యలు పరిష్కరించనిచో ఆర్ఎం ఆఫీస్ ముందు ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.






# 20వేల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేయాలి

**ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తశీ మహేష్..**




**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి జులై 5** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20వేల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని జీవో నెంబర్ 48 ని రద్దు చేసి పోలీస్ రిక్రూట్మెంట్ నియామకాల్లో పారదర్శకతను పాటించి ప్రభుత్వ చిత్త శుద్ధిని నిలబెట్టుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తంమహేష్..ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఆదివారం చిన్నంబావి మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య సమావేశం కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం కేవలం 5 000 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని వారు ఆరోపించారు. జీవో నెంబర్ 48 ద్వారా పోలీస్ కానిస్టేబుల్ నియమకాల్లో యువతకు అన్యాయం జరుగుతుందన్నారు కావున తక్షణమే జీవో నెంబర్ 48 ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను చేయాలన్నారు. నూతన మండల కమిటీని ఎన్నిక.మండల అధ్యక్షులు గా మోహన్ కార్యదర్శిగా పరమేష్. ఉపాధ్యక్షులుగారాములు .భరత్.సహాయ కార్యదర్శిలు గా సూర్య ప్రకాష్.లక్ష్మణ్.కోశాధికారిగా లింగ స్వామి.కమిటీ సభ్యులుగా చంద్రశేఖర్. హరనాథ్.వినయ్ ఎ.గణేష్.శివ.యుగేందర్.మహేష్ .భరత్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు...

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**- ఉప్పల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం**

**- మేనిఫెస్టోలోని హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్**

**- పెద్ద ఎత్తున పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు**





**ఉప్పల్, జూలై 5 (మీడియా టుడే ప్రతినిధి):** మలిదశ తెలంగాణ ఉద్యమకారులు నేర్థం భాస్కర్ గౌడ్, గజ్జెల సత్యరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ అఖిలపక్ష పార్టీల తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు హాజరయ్యారు.సమావేశంలో పలువురు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో తెలంగాణ ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, గుర్తింపు కార్డు, హెల్త్ కార్డు తదితర హామీలు ఇచ్చిందని, ఆ హామీలను నమ్మి ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకరించారని గుర్తు చేశారు.అందువల్ల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని ఈ సమావేశం ద్వారా ఉద్యమకారుల కమిటీతో పాటు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గోపు సదానంద్, అంబటి జగదీష్ ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు, తెలంగాణ సంపత్, కురావత్ కృష్ణ నాయక్, సకినాల ప్రసాద్, తొలితరం ఉద్యమకారులు మాటేటి కైలాసం, లక్ష్మీనారాయణ పటేల్, ఆడెపు శివకుమార్ నేత, బొల్లెపల్లి స్వామి, కళావతి, నస్రీన్, లక్ష్మి, ధనుంజయ గౌడ్, మేకల శ్రీనివాస్, గణేష్ నేత, గన్నోజు సదానంద్ చారి, గిరెడ్డి జనార్దన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సందెల శ్రీనివాస్, మురళి చారి, హమీద్, సురేష్ దండు, కీర్తి శ్రీనివాస్, దొమ్మటి కిరణ్ కుమార్ రావు, ధనుంజయ చారి, దయానంద్, భూపాల్, జగన్ యాదవ్, బాల నరసింహ, రవి, ఉమేష్ సింగ్, సత్యనారాయణ, వస్త్రాల వెంకటేష్, చిందం నరసింహ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వివేరా హోటల్ వద్ద కేటీఆర్ కి స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**మీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఆదివారం రోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు,(కన్నెపల్లి) సందర్శన నిమిత్తం భువనగిరి వివేరా హోటల్ వద్దకు చేరుకున్న సమయంలో స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్,గ్యాదర్ కిషోర్, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,చింతల వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి.

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 5):**



అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాధవన్ పల్లి గ్రామంలో ఈవో ఉపాధ్యాయుడు గాజుల మోహన్ (26) శనివారం సాయంత్రం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఆయన స్నేహితులతో కలసి ఉన్న సమయంలో సహచర ఉపాధ్యాయులు వెంటనే ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు.గుండెపోటు కారణంగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఉపాధ్యాయుడు మోహన్ మృతులతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ఆత్మకూరు(ఎం)ఆదర్శ రజక సంఘం నూతన అధ్యక్షులుగా పైళ్ల ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నిక

**మీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఆదర్శ రజక సంఘం యొక్క నూతన కమిటీని ఆదివారం రోజు రజక సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.ఈ కమిటీలో అధ్యక్షులుగా పైళ్ల ప్రశాంత్ ని, ప్రధాన కార్యదర్శిగా ఎలిమినేటి నరేష్ ని, ఉపాధ్యక్షులుగా పోతుగంటి ఉప్పలయ్యని మరియు ఎలిమినేటి పుల్లయ్యని కోశాధికారిగా వెలిమకన్నె ప్రశాంత్ ని,సహాయ కార్యదర్శిగా వెలిమకన్నె స్వామిని,కార్యవర్గ సభ్యులుగా ఎలిమినేటి సత్తయ్యని,ఎలిమినేటి చంద్రయ్యని,బాసాని రాములుని, ఎలిమినేటి శీనుని,పైళ్ల రాములుని,ఎలిమినేటి సత్తయ్యని, నూతన బాడీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రజక సంఘం మాజీ అధ్యక్షులు ఎలిమినేటి మురళి,వెలమకన్నె సత్యనారాయణ,వెలిమినేటి నరసింహ,వెలిమినేటి నగేష్, ఎలిమినేటి ఎలేందర్,భాసాని శంకరయ్య,యాదయ్య, శంకరయ్య,నరసయ్య, మహేష్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన నందారం నరసింహా గౌడ్




**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 5 :** అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ అండగా నిలిచారు. బీరంగూడడివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డిపేట దుర్గా నగర్ కాలనీలో గల భార్గవి నిలయంలో నివాసం ఉంటున్న చిరుద్యోగి రాంబాబు ఫ్లాట్ లో అగ్ని ప్రమాదం జరిగి సర్వస్వం కోల్పోయారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న నరసింహా గౌడ్ రాంబాబు కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని ధైర్యం అందించారు. 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి.. అండగా నిలిచారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో చర్చించి ప్రభుత్వం నుండి సాయం అందిస్తామని తెలిపారు.

## మహబూబ్‌నగర్ జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు.

**మహబూబ్‌నగర్, జూలై05(మీడియా టుడే):-**
ఈనెల 18వ తేదీన శనివారం మెదక్ జిల్లాలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగే నాలుగో తెలంగాణ రాష్ట్ర స్థాయి 14, 16, 18, 20, సంవత్సరాల లోపు బాలబాలికలు మరియు మహిళా పురుషుల మిడిల్ డిస్టెన్స్ రన్నింగ్ పోటీలలో పాల్గొనే మహబూబ్‌నగర్ జిల్లా అథ్లెటిక్స్ జట్టును ఈ నెల 7వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 2 : 00 గంటలకు జడ్చర్ల లోని మినీ స్టేడియం గ్రౌండ్ అంబేద్కర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఎంపికలు ఉంటాయని, ఆసక్తి గలవారు తమ తమ ఒరిజినల్ ఎస్.ఎస్.సీ మెమో,ఎమ్మార్వో ద్వారా కుల ధృవపత్రం,మున్సిపాలిటీ నుండి జనన ధ్రువపత్రంతో జడ్చర్ల లక్ష్య అథ్లెటిక్స్ కోచ్ శ్రీనివాసులు సంప్రదించాలని మహబూనగర్ జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శరత్ చంద్ర తెలిపారు. 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు 600 మీటర్ల పరుగు మరియు ట్రయత్లాన్ ఞా, దీ,జ గ్రూపులలోఈవెంట్లు 16 సంవత్సరాల లోపు బాలు బాలికలకు 1000 మీటర్లు మరియు 2000 మీటర్ల పరుగు పందెం, 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు 800 మీటర్లు 1500 మీటర్లు 3000 మీటర్లు,, 20 సంవత్సరాల లోపు బాల బాలికలకు 800 మీటర్లు 1500 మీటర్లు 5000 మీటర్లు 10000 మీటర్లు మరియు మహిళా పురుషులకు 800 మీటర్లు 1500 మీటర్లు 3000 మీటర్లు 5000 మీటర్లు 10,000 మీటర్లు పరుగు పోటీలు ఉంటాయి.పుట్టిన తేదీ వివరాలు
14 సంవత్సరాల లోపు వారు 18 7 2012 నుండి 17/7/2014 మధ్యన పుట్టి ఉండాలి. 16 సంవత్సరాల లోపు బాల, బాలికలు 18/7/2010 నుండి 17/7/2012 మధ్యన పుట్టి ఉండాలి.18 సంవత్సరాల బాల బాలికలు 18 7 2008 నుండి 17/7/2010 మధ్యన పుట్టి ఉండాలి.20 సంవత్సరాల లోపు బాలు బాలికలు.18 7 2006 నుండి 17/7/208 మధ్యన పుట్టి ఉండాలి.మహిళలు పురుషులు 18 /7/ 2006 కంటే ముందే పుట్టి ఉండాలి.పూర్తి వివరాలకు 9849 70 6360, 9492 17 7535 9030 70 6360నెంబర్ ని సంప్రదించగలరు.ళ6:25 జూఎ,

## నాభిశిలా ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న తన్నీరు హరీష్ రావు



**మర్కూక్ జులై 05(మీడియా టు డే )**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలో నిర్వహించిన నాభిశిలా ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రతాపరెడ్డి లతో కలిసి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ ఆచార్యులు వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొని నాభిశిలా ప్రతిష్ఠ కార్యక్రమాన్ని దర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని హరీష్ రావు పిలుపునిచ్చారు. ఆలయాలు గ్రామ ఆచారాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడంలో వాటి పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. అనంతరం హరీష్ రావును మండల పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రాణి మల్లేశం పాలక వర్గ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.అనంతరం మర్కూక్ మండల అధ్యక్షుడు మొర్సు కరుణాకర్ రెడ్డి ఇంటిలో భోజనం చేసిన అనంతరం నాయకులు కార్యకర్తలతో కాసేపు సరదాగా గడిపి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్ టి కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,ఎంపీటీసీ ఫోరమ్ రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్,గోసుల శ్రీనివాస్ యాదవ్,కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్, స్థానిక సర్పంచ్, రాణి మల్లేశం,ఉపసర్పంచ్ మహేష్,మాజీ సర్పంచ్ భాస్కర్, పాపొల్ల రాజు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 5:**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన మల్లం ధనమ్మ, పాగుడల వెంకటేశం నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం కమ్మలపల్లి మధు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు.ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు జరిగేలా చూడాలి

**జనగామ జిల్లా కొడకండ్ల
మీడియా టుడే జులై 05:**



కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షత వహించిన బీఎల్ఏలకు పలు దిశానిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ తమ పరిధిలోని ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు జరిగేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.గ్రామ సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులతో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశానికి హాజరైన బీఎల్ఏలందరికీ బుక్‌లెట్లు, గుర్తింపు కార్డులు (ఐడీ కార్డులు) పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ , గునిగంటి వెంకటేశ్వరరావు , గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ , మురారి శెట్టి ఉమా అంజయ్య , వేరుపుల కొమురయ్య , బానోతు రవి , మండల సీనియర్ నాయకులు వెంగళరావు , మాజీ స్టేట్ డైరెక్టర్ యకయ్య , మాజీ సర్పంచ్ మధుసూదన్ , మండల యువజన అధ్యక్షులు యాకేష్ యాదవ్ మండల బీసీ సెల్ నాయకులు శివకుమార్ మరియు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ కలీం వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, బీఎల్ఏలు, మండల ముఖ్య నాయకులు మండల సోషల్ మీడియా శివ గౌడ్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగా సమస్యల పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల జూలై 10న “విద్యాసంస్థ బంద్” పిలుపు



**మహబూబ్‌నగర్ ప్రతినిధి జూలై05 :-**
విద్యారంగ సమస్యలు పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్తంగావిద్యాసంస్థల బంద్' ను జయప్రదం చేయాలని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో బంద్ సంబందించిన పోస్టర్ ను పి డి ఎస్ యు, ఎస్ ఎఫ్ ఐ, ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా పీడీ ఎస్ యు జిల్లా ప్రధానకార్యదర్శి సీతారాం, ఏఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సి రాజు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి భారత్ మాట్లాడుతూ రాష్ట్రంలో 27వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించాలనే ఆలోచనను మానుకోవాలని దీని ద్వారా పేద విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితి ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలఆరు నెలలు కావస్తున్న ఇప్పటికి విద్యాశాఖకు మంత్రిని కేటాయించలేని పరిస్థితి ఉంది. వెంటనే విద్యాశాఖ మంత్రి ని నియమించాలని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందించాలని మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి, అక్షయ పాత్ర, ఇస్కాన్, మన్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించాలని, ఖాళీగా ఉన్న టీచర్, మండల విద్యాధికారి. జిల్లా విద్యాధికారి. మరియు లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలని .ఇంటర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి, నిధులు కేటాయించాలి.ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ లను ఏర్పాటు చేసి అధునాతన భవనాలనునిర్మించాలని,విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి, బడి బస్సులు నడపాలి. ఉచిత బస్ పాస్లు ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, పి డి ఎస్ యు జిల్లా సహాయకార్యదర్శి సంజీవ్,జిల్లా నాయకులు సాగర్, ప్రదీప్, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు లింగం, నర్సింహా, శ్రీను లు పాల్గొన్నారు.

# “మాకు మా భూములే కావాలి

**ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ వద్దు” - ఫార్మా సిటీ -- ఫ్యూచర్ సిటీకి వ్యతిరేకంగా తాటిపర్తిలో ప్రజాగర్జన**

**భూములే కావాలి.. ప్రాజెక్టులు వద్దంటూ రైతులు, కూలీల ఏకగళం**

**భూసేకరణలో అక్రమాలు, దౌర్జన్యాలపై జ్యూరీ కమిటీ**

**నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని జ్యూరీ సభ్యుల హామీ**



**యాచారం, జూలై 5(మీడియా టుడే):**
ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో జరుగుతున్న భూసేకరణపై రైతులు, వ్యవసాయ కూలీల అభిప్రాయాలను తెలుసుకునేందుకు టిపిజేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం తాటిపర్తి గ్రామంలో ప్రజా అభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. నాలుగు గ్రామాలకు చెందిన రైతులు, కూలీలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను జ్యూరీ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సభకు సీనియర్ అడ్వకేట్ వి. రఘునాథ్, మానవ హక్కుల వేదిక జాతీయ కమిటీ సభ్యులు ఎస్. జీవన్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ వి. వసంత లక్ష్మి, సాతవాహన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సుజాత సురేపల్లి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ విజయ్, రిటైర్డ్ తహసీల్దార్ వి. బాలరాజ్ , తెలంగాణ కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి,జ్యూరీ సభ్యులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని టిపిజేఏసీ కో-కన్వీనర్ కన్నెగంటి రవి నిర్వహించారు.సభలో మాట్లాడిన రైతులు, భూసేకరణ పేరుతో అధికారులు అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమ జీవనాధారమైన భూములను బలవంతంగా తీసుకోవద్దని, “మాకు మా భూములే కావాలి.. ఫార్మా సిటీ వద్దు.. ఫ్యూచర్ సిటీ వద్దు” అంటూ ఏకగ్రీవంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజల అనుమతి లేకుండా ఎలాంటి ప్రాజెక్టులు చేపట్టడం సరికాదని పేర్కొన్నారు.రైతుల వాంగ్మూలాలను జ్యూరీ సభ్యులు శ్రద్ధగా విన్నారు. ప్రజల నుంచి సేకరించిన వివరాలతో సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని, ఈ ప్రాంత ప్రజల గొంతుకను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాల సర్పంచులు నీలం శ్రీవిద్య, నీలం ఝాన్సీ, సంఘం చైతన్య తో పాటు ఫార్మా వ్యతిరేక కమిటీ సభ్యులు కావుల సరస్వతి,కానెమోని గణేష్, సందీప్, కొండల్ రెడ్డి, సామ నిరంజన్, అచ్చిరెడ్డి, కుందారపు నారాయణ, చెన్నయ్య, దేవోజీ, వినోద్ రెడ్డి, సోమయ్య, అనంత్ రెడ్డి, అలాగే నాలుగు గ్రామాలకు చెందిన రైతులు, వ్యవసాయ కూలీలు, ఉద్యమ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఎలక్షన్ కమిషన్ నిర్ణయించిన గడువు జూలై 24 లోపు బి.ఎల్.ఓ యాప్ లో నమోదు చేయాలని ఓటర్ల నమోదు అధికారి, ఆర్డీఓ సుబ్రమణ్యం

**ల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 5**



బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. ఆదివారం వనపర్తి మున్సిపాలిటి పరిదిలోని గాంధినగర్, హరిజన్ వాడ, నాగవరం లో గల పోలింగ్ స్టేషన్ సంఖ్య 120,122,123,160 మరియు 170 లలో పర్యటించి ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులు, పర్యవేక్షకులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బూత్ స్థాయి అధికారులు మరియు బూత్ లెవల్ పర్యవేక్షకులు గణన ఫారం ఓటర్లు కు పంపిణీ మరియు గణన ఫారం పూరించే విధానము పరిశీలించి బూత్ స్థాయి అధికారులకు, పర్యవేక్షకులకు పలు సూచనలు చేసారు, ఓటర్ చేత ఎన్యూమరేషన్ ఫారం తప్పులు లేకుండా పూరించి అట్టి ఫారం ను ఎలక్షన్ కమిషన్ నిర్ణయించిన గడువు లోపల బి.ఎల్. ఒ యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అదే విదముగా ఓటర్ల తో మాట్లాడి ఫారం నింపడంలో వస్తున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పూరించిన ఫారం ను ఖచ్చితంగా తిరిగి బూత్ లెవల్ ఆఫీసర్లకు ఇవ్వాలని లేనిపక్షంలో ఓటరు జాబితాలో పేరు నమోదు కాదని అవగాహన కల్పించారు. బూత్ లెవల్ అధికారులు, ఏజెంట్లు, తదితరులు ఆర్డీఓ వెంట ఉన్నారు.

## జమ్ములమ్మ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎల్లేని సుధాకర్ రావు

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్
జులై 5**



చిన్నంబావి, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ జమ్ములమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠమహోత్సవంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల పండుగలు గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. జమ్ములమ్మ అమ్మవారి కృపతో పెద్దమారూర్ గ్రామంతో పాటు మొత్తం నియోజకవర్గ ప్రజలుఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాత జగ్గారి సుధాకర్ రెడ్డిని అభినందించారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ, సంపత్ కుమార్ గణేష్ రెడ్డి, సాయి ప్రణీత్ గౌడ్, డి.ఎన్. రాము, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**యాచారం,జూలై5(మీడియా టుడే)**



మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన బందారి శ్రీను--మౌనిక కుటుంబానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.18,500 చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాడిపర్తి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం రాములు, మదర్ డెయిరీ డైరెక్టర్ మండలి జంగయ్య, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యుడు యూసఫ్ పటాన్, నీలం పాండు, మండలి యాదగిరి, బైకని వెంకటేష్, మోతకాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై డివైడర్ ఎక్కిన లారీ

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 5 :**
ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటర్మూర్ ప్రాంతం వద్ద జాతీయ రహదారి 44 బైపాస్‌పై ఆదివారం మినీ లారీ అదుపుతప్పి డివైడర్ ఎక్కిన ఘటన చోటుచేసుకుంది. నిర్మల్ వైపు వెళుతున్న మినీ లారీని డ్రైవర్ అతివేగంగా నడుపుతుండగా అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీ కొట్టింది. అయితే ఆ సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి అతివేగమే కారణమై ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు.

## అనుమతి లేని కాలేజీల్లో చేరి మోసపోవద్దు

**ట్వీట్ చేసిన సజ్జనార్ (ఐపిఎస్),హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 05:**




డిగ్రీ కోర్సుల్లో చేరబోతున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి.ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ గుర్తింపు (అఫిలియేషన్) లేకపోయినా, ఉన్నట్లుగా తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులను మోసం చేస్తున్న విద్యాసంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలి. నిబంధనలు ఉల్లంఘించి, తప్పుడు ప్రకటనలతో అనధికారికంగా అడ్మిషన్లు జరుపుతున్న కాలేజీలపై హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టపరమైన చర్యలు ప్రారంభించింది.హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కొన్ని డిగ్రీ కాలేజీలు తమకు ఓయూ అఫిలియేషన్ ఉందంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్న విషయాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు మా దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై జరిపిన విచారణలో.. ఆయా కాలేజీలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎలాంటి గుర్తింపు లేదా అనుమతి లభించలేదని స్పష్టమైంది. తప్పుడు వాగ్దానాలతో విద్యార్థులను ఆకర్షించేందుకే ఈ కాలేజీలు మోసపూరిత ప్రకటనలకు తెరలేపాయి.ఇలాంటి తప్పుడు ప్రకటనలను నమ్మి మీ అమూల్యమైన విద్యా సంవత్సరాన్ని, కష్టార్జితమైన డబ్బును నష్టపోవద్దు.ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ‘దోస్త్’ (ఞూూ) వెబ్‌సైట్‌లో నమోదై, అందులో చూపిస్తున్న గుర్తింపు పొందిన కాలేజీల్లోనే ప్రవేశాలు పొందాలి.తప్పుడు ప్రకటనలతో విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి కాలేజీల సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి కానీ లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలి.విద్యా ప్రవేశాల విషయంలో ఎలాంటి మోసాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం.

## ముత్యాలమ్మతల్లిదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖమ్మంజిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడునూతిసత్యనారాయణ గౌడ్

**నేలకొండపల్లి జూలై 5 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి మండల పరిధిలోని బోదులబండ గ్రామంలో ఆదివారం నిర్వహించిన ముత్యాలమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీచైర్మన్ బైరు హరినాథ్ బాబు,నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడాలి గోవిందరావు,తెలంగాణ రాష్ట్రయూత్ కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడుబొడ్డుబొందయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీసెక్రటరీరేగూరివాసవి, బోదులబండ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కట్టెకోల నాగేశ్వరరావు. ఖజామియ మాజీ ఎంపీటీసీ కట్టెకోల సుధాకర్,నేలకొండపల్లి మాజీ జెడ్పిటిసి మీసా ముత్తయ్య,రేగురి హనుమంతరావు,అనంతు కాశయ్య,గుండు లింగరాజు,మేష రమేష్,మీసా రంగారావు,నెల్లూరి నాగేశ్వరరావు,గండారపు రామారావు,అనంతు నాగేందర్ బాబు,గుండు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చిలుకూరు నూతన పాలకవర్గం ఎన్నిక

**చిలుకూరు:-జూలై 05 (మీడియా టుడే )**



చిలుకూరు మండలంలోని ఆనంద్ పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికలను మాజీ చైర్మన్ ముక్కా వీరబాబు, గ్రామ పెద్దలు , పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.పాలకవర్గ నూతన చైర్మన్ గా కోడారు రోశయ్య, ఉపాధ్యక్షులుగా దోడ్డా రాంబాబు, సంఘడైరెక్టర్లుగాబండ .శ్రీనివాసరావు, కోడారు.వేంకటేశ్వర్లు ,మంకెన.వెంకయ్య, వేదాసు.భారతమ్మ,సురగాని.యాదగిరి,కోడారు నర్సింహారావు ,గండు లక్ష్మయ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా నన్ను ఎన్నుకున్నందుకు గ్రామ పెద్దలకు సంఘ సభ్యులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఆనంద్ డైరీని సంఘ డైరెక్టర్లు, గ్రామ పెద్దల సహకారంతో ముందుకు తీసుకెళ్తానని డైరీని లాభాల్లో నడపటానికి కృషి చేస్తానని తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**టైమ్ ఆఫ్ వార్త అదిలాబాద్ జిల్లా ప్రతినిధి జూలై05**

ఆదిలాబాద్ పట్టణంలో జరిగిన పలు నిశ్చితార్థ వేడుకలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. రాంపూర్ రోడ్‌లోని శ్రీనివాస కళ్యాణ మండపం (ఇస్కాన్ టెంపుల్) లో జరిగిన వందన మిలింద్ కొర్తల్వార్ దంపతుల కుమార్తె అస్మిత , మంగళ మహేష్ ల నిశ్చితార్థ వేడుకకు హాజరయ్యారు. అనంతరం ఆదిలాబాద్‌లోని తిరుమల క్లాసిక్ గార్డెన్‌లో జరిగిన మాజీ ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి కుమారుడి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాబోయే నూతన దంపతులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో సామజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, ఏఎంసీ సభ్యులు నవీన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, నాయకులు రేండ్ల రాజన్న, మోసిన్, ఆలిమ్, సుభాష్, కమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కు పూర్తి స్థాయిలో సహకరించాలి

**షాద్‌నగర్ ఆర్డీఓ ఎన్ఆర్ సరిత**

**ఎస్ఐఆర్‌లో షాద్‌నగర్ అగ్రస్థానం..**

**95 శాతం ఎటీన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి**



**మీడియా టుడే షాద్నగర్ జూలై 05**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియలో షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిందని షాద్‌నగర్ ఆర్డీఓ ఎన్ఆర్ సరిత తెలిపారు. ఫరూక్ నగర్ మండలం అన్నారం గ్రామంలో ఆమె మీడియాకు విజ్ఞప్తి చేశారు. ఆమె ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని ఈ సందర్భంగా వివరించారు.నియోజకవర్గంలోని మొత్తం 2,44,426 మంది ఓటర్లకు పంపిణీ చేయాల్సిన ఎన్యుమరేషన్ ఫారాల్లో 2,09,130 ఫారాలు పంపిణీ చేయగా, ఆదివారం నాటికి 95 శాతం పంపిణీ పూర్తయిందని తెలిపారు. శనివారం నాటికి పూర్తయిన వివరాల ప్రకారం 5,962 ఫారాలను డిజిటైజ్ చేయగా, అది 2.44 శాతంగా నమోదైనట్లు వెల్లడించారు. జిల్లా స్థాయి గణాంకాల ప్రకారం రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో 85.56 శాతం ఫారాల పంపిణీతో షాద్‌నగర్ మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. అనంతరం కల్వకుర్తి (83.46%), చేవెళ్ల (82.24%) స్థానాల్లో ఉన్నాయని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 36,99,743 మంది ఓటర్లలో 23,41,314 మందికి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, జిల్లా సగటు 63.28 శాతంగా నమోదైందన్నారు. జిల్లా వ్యాప్తంగా డిజిటైజేషన్ 1.19 శాతం మాత్రమే ఉండగా, షాద్‌నగర్ నియోజకవర్గం ఈ విషయంలో కూడా ముందంజలో ఉందని తెలిపారు. మండలాల వారీగా పరిశీలిస్తే జిల్లేడు చౌదర్‌గూడ మండలం 95.99 శాతంతో తొలి స్థానంలో నిలవగా, కేశంపేట 95.19 శాతం, కొందుర్గు 94.52 శాతం, నందిగామ 87.61 శాతం, ఫరూఖ్‌నగర్ రూరల్ 85.12 శాతం, కొత్తూర్ 84.28 శాతం ఫారాల పంపిణీ పూర్తి చేశాయని వివరించారు. అయితే షాద్‌నగర్ మున్సిపాలిటీలో 70.08 శాతం మాత్రమే పంపిణీ పూర్తికావడంతో మిగతా ప్రాంతాలతో పోలిస్తే కొంత వెనుకబడి ఉందన్నారు.డిజిటైజేషన్ పరంగా ఫరూఖ్‌నగర్ రూరల్‌లో 1,621, కేశంపేటలో 1,374, షాద్‌నగర్ మున్సిపాలిటీలో 1,052, కొత్తూరులో 1,006 ఫారాలను డిజిటైజ్ చేసినట్లు తెలిపారు.మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీతో పాటు డిజిటైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు ఆర్డీఓ సరిత తెలిపారు. పూర్తి స్థాయిలో ఎన్యుమరేషన్ ప్రక్రియ ముగిసిన అనంతరం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పనులు మరింత వేగంగా కొనసాగనున్నాయని ఆమె పేర్కొన్నారు..

## బోదులబండగ్రామంలోఘనంగా ముత్యాలమ్మఅమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ. హాజరైనపాలేరుమాజీఎమ్మెల్యేకందాళ

**నేలకొండపల్లి జులై 5 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి మండల పరిధిలోని బోదులబండ గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.పదవులు ఉన్నా లేకున్నా జనంలోనే ఉంటామాజీ ఎమ్మెల్యే కందాళ వెల్లడించారుఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ,వారి శ్రేయస్సు కోసమే నిరంతరం శ్రమిస్తానని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు.బోదులబండ ముత్యాలమ్మ తల్లి కటాక్షంతో ఊరిలోని రైతులు,కూలీలు, అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.తనకు ఏ పార్టీ లతో బేధాలు లేవని,ఎవరిపైనా ద్వేషం లేవని. తాను నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తూ ముందుకు సాగుతానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య. నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి. బి ఆర్ ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల నాయకుడు అనగాని నరసింహారావు.తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లిసన్నిధిలో మంత్రి పొంగులేటి

**అమ్మవారికిప్రత్యేకపూజలుఅర్చకుల వేదాశీర్వచనం**

**భక్తులకుస్వయంగావడ్డించి.. మహాఅన్నదానాన్నిప్రారంభించిన మంత్రి**



**నేలకొండపల్లి జూలై 5 మీడియా టుడే**

జననేత పొంగులేటి శీనన్న రాకతో నేలకొండపల్లిమండలం బోదులబండ గ్రామం రాజకీయ, ఆధ్యాత్మిక కోలాహలంగా మారింది. గ్రామంలో ఆదివారం కనులపండువగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంగళవాయిద్యాల మోతలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి. అమ్మవారి దివ్య స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన వితరణను ఆయన ఘనంగా ప్రారంభించి, స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలువడ్డించి అందరినీ ఆకట్టుకున్నారు.రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలిపూజల అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు

# తల్వేద గ్రామస్తుల అలుపెరుగని సుదీర్ఘ పోరాటం

**-కాకయ్య దేవాలయం భూమిని మింగేశారని**

**-గడ్డం గంగారెడ్డి 5670 గజాల భూమి కబ్జా చేశాడని గ్రామస్తుల ఆరోపణలు**

**-దేవాలయం భూమిని కాపాడే వారే లేరా ప్రశ్నిస్తున్న గ్రామస్తులు**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 5 :** ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట్ మండలం తల్వేద గ్రామం శ్రీరామ్ సాగర్ జలాశయ నిర్మాణం సమయంలో 1980 లో ముంపునకు గురైంది. దీంతో ప్రస్తుతం ఉన్న చోట ప్రభుత్వం పునరావాసం కల్పించి గుడి ఉత్సవాల కోసం భూమిని కేటాయించింది. ఆ సమయంలో 440 ఏళ్ల చరిత్ర కలిగిన తల్వేద గ్రామస్తుల ఆరాధ్య దైవం కాకేశ్వర స్వామి కాకయ్య ఆలయంలోని విగ్రహాలను అక్కడి నుండి తీసుకొచ్చి కొత్తగా ఆలయం కట్టి ప్రతిష్ఠించారు.1982 లో రివిజన్ రికార్డులో కాకయ్య మందిరానికి గ్రామపంచాయతీ 2-11 అనే ఇంటి నంబరు ఇచ్చారు.403/2 సర్వే నంబర్లు ఎకరం భూమిని సీలింగ్ కింద గుడికి కేటాయించారు. ప్రధాన రోడ్డును అనుకొని ఊరు పుట్టినప్పటి నుండి కాకయ్య మందిరం ఉంది. గుడికి సంబంధించి 403/1 సర్వే నంబర్లు 0.03 గుంటలు, 403/2 లో ఒక ఎకరం ఉన్నట్లు దేవదాయ శాఖ రికార్డుల్లో ఉందని, ఇప్పుడు ఈ భూమి ఇతరుల చేతుల్లో ఉందని గ్రామపంచాయతీ అధికారులు కేటాయించిన ఇంటి నెంబర్ పరాధీనంలో ఉంది. ఆలయ భూమి కబ్జా అయిందని రాష్ట్ర వానర సేన సంస్థ 2022లో దేవదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసింది. ఇదే గ్రామానికి చెందిన రెవెన్యూ శాఖలో వీఆర్ఏగా పనిచేసి రిటైర్ అయిన, మాజీ సర్పంచ్ గడ్డం గంగారెడ్డి రెవెన్యూ శాఖలో ఉన్న తెలివి, ధన బలం, రాజకీయ పలుకుబడితో గుడి రికార్డులను మాయం చేసి అందులో ఎకరం భూమిని బై నెంబర్ తో కబ్జా చేశారని, గుడి భూమి కోసం గ్రామస్తులు ఏళ్ల తరబడిగా సుదీర్ఘ పోరాటం చేస్తున్నారు. అప్పుడున్న జిల్లా కలెక్టర్ రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులతో సంయుక్త సర్వే చేయించారు. గుడి భూమి కోసం 18 సంవత్సరాల నుండి భూ పోరాటం చేస్తున్న గ్రామస్తులు ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగి బేజారయ్యారు. కాకయ్య గుడి భూమిని కాపాడే నాదుడే లేడా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా కె. రంగరాజుకు ఘన సన్మానం

**వికారాబాద్ జిల్లాకు గర్వకారణమని ప్రజాసంఘాల నేతల హర్షం**



**వికారాబాద్ మీడియా టుడే, జూలై 5:** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా నియమితులైన కె. రంగరాజుకు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా కె. రంగరాజు ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసిన ఆయనకు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా అవకాశం రావడం సముచిత నిర్ణయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకున్న నాయకుడిగా రాష్ట్ర స్థాయిలో ఈ బాధ్యతలు స్వీకరించడం వికారాబాద్ జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా స్థానిక సంస్థల ఆర్థికాభివృద్ధి, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల బలోపేతం, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనలో కె. రంగరాజు తన అనుభవాన్ని వినియోగించి జిల్లాకు మరింత అభివృద్ధిని తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధుల సాధనలో కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.సన్మానానికి స్పందించిన కె. రంగరాజు తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ స్థానిక సంస్థల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మైపాల్, అడ్వకేట్ జిలాని, మహేందర్, దేవేందర్, చంద్రశేఖర్, యాదగిరి, ఫెరోజ్, వెంకట్రాం రెడ్డి, సతీష్, సాబీర్, మోయిస్, గోపాల్, అరవింద్‌తో పాటు ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు మరియు పలువురు సామాజిక కార్యకర్తలు పాల్గొని కె. రంగరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొప్పునూర్ గ్రామంలో116 ఎకరాల భూమిని పరిశీలించిన ఎల్లేని సుధాకర్ రావు

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 5**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలోని 116 ఎకరాల భూమిని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు రైతులతో కలిసి పరిశీలించారు. రైతుల సమస్యలను తెలుసుకున్న ఆయన, వారి హక్కులకు భంగం కలగకుండా చట్టబద్ధంగా న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే రైతులు గ్రామ రైతు కమిటీ సభ్యులు నిరంజన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 116 ఎకరాల భూమిపై గ్రామస్తుల పోరాటం..ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా జీవో 99 తేవడం సమంజసం కాదు: కొప్పునూర్ గ్రామానికి చెందిన 116 ఎకరాల 10 గుంటల భూమిని గ్రామ ప్రజల అనుమతి లేకుండా ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఒకవైపు భూమి రికార్డులను ట్యాంపరింగ్ చేసిన వారు గ్రామస్తులపై కేసులు వేశారు గ్రామస్తులు న్యాయపోరాటం చేస్తున్న గ్రామ ప్రజలు, మరోవైపు జీవో--99 పేరుతో భూమిని తీసుకునే ప్రయత్నాలు జరుగుతుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్థుల కథనం ప్రకారం, 1938లో అప్పటి రైతు కమిటీ జటప్రోల్ గ్రామానికి చెందిన ఇరువెంగళాచార్యుల కుటుంబం నుంచి 116 ఎకరాల 10 గుంటల భూమిని కొనుగోలు చేసింది. గ్రామంలోని పశువులు, గొర్రెల మేత అవసరాల కోసం ఈ భూమిని కొనుగోలు చేయగా, అప్పటి నుంచి నేటి వరకు కొప్పునూరు గ్రామ ప్రజలే పట్టాదారులుగా కొనసాగుతున్నారని తెలిపారు.అయితే, కొప్పునూరుకు వలస వచ్చిన దాంగట్ల సుబ్బన్న వారసులు అధికారులతో కుమ్మక్కై 1938 నుంచి 2010 వరకు ఉన్న రికార్డులను ట్యాంపరింగ్ చేశారని గ్రామస్థులు ఆరోపించారు. 2010లో ఆన్‌లైన్ భూ రికార్డుల వ్యవస్థ అమల్లోకి వచ్చిన సమయంలో ఎమ్మార్వో కార్యాలయంలో స్కాన్ చేసిన పాత రికార్డులన్నింటిలోనూ ఈ భూమికి పట్టాదారులుగా కొప్పునూరు గ్రామ ప్రజల పేర్లే ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 451, 452, 453, 461, 463/ఆ, 464, 465, 466/1, 467/1 సర్వే నంబర్లలో నేటికీ గ్రామ ప్రజలే పట్టాదారులుగా నమోదై ఉన్నారని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామసభ నిర్వహించకుండా, గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, ప్రజలతో చర్చించకుండా జీవో--99 పేరుతో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ఈ భూమిని కేటాయించే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని గ్రామస్థులు మండిపడ్డారు .గ్రామంలో కొండలు, గుట్టలు లేదా ఇతర బంజరు భూములు లేవని, ఈ 116 ఎకరాల భూమే పశువులు, గొర్రెలు, మేకలకు ప్రధాన మేత భూమిగా ఉపయోగపడుతోందని పశుపోషకులు తెలిపారు. ఈ భూమిని పరిశ్రమలు లేదా గోదాములకు కేటాయిస్తే గ్రామంలోని పశు సంపద తీవ్రంగా దెబ్బతింటుందని, వేలాది కుటుంబాల జీవనాధారం ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు."గ్రామ ప్రజల ఆమోదంతో జరిగే అభివృద్ధికి మేము ఎప్పుడూ వ్యతిరేకం కాదు. కానీ ప్రజల అభిప్రాయాన్ని పక్కనబెట్టి బలవంతంగా భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటాం. మా హక్కులను, మా భూమిని చివరి వరకు కాపాడుకుంటాం" అని గ్రామస్థులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు కమిటీ సభ్యులు నిరంజన్ రెడ్డి, బిచ్చారెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, సత్యరెడ్డి, దేగ శేఖర్ యాదవ్, నంది శేఖర్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ,డి.ఎన్. రాము, సంపత్ కుమార్ గణేష్ రెడ్డి,ఆంజనేయులు,బూర్గుల ఆంజనేయులు, బూర్గుల బాబు, గ్రామ రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జాబితాపూర్‌లో నల్ల పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహణ

**శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు**

**జగిత్యాల మీడియా టుడే జూలై 5**

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో ఆదివారం శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ బోనాల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షుడు మద్దికుంట హరీష్, సంఘం ఉపాధ్యక్షుడు మొగిలిపల్లి చంద్రయ్య, గ్రామ సర్పంచ్ పొంశెట్టి మహేష్, ఉపసర్పంచ్ మర్చుటి లక్ష్మణ్, వార్డు సభ్యుడు శెట్టి రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే గ్రామానికి చెందిన యువతీ, యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, వేడుకలు ఘనంగా నిర్వహించారు



## స్టార్టపును ఎలా ముందుకు తీసుకువెళ్లాలోతెలుసుకోవడానికి నేడు నిర్వహించను తేజస్ వర్క్ షాప్‌కు భాగస్వాములు కావాలి

### జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జులై 5:**



వ్యాపార ఆలోచనలను తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి మీరు సిద్ధంగా ఉన్నారా, మీ స్టార్టప్‌ను ఎలా విజయవంతంగాముందుకు తీసుకెళ్లాలో తెలుసుకోవడానికి 6వ తేదీన నిర్వహించనున్న తేజాస్ (TEJAS)వర్క్‌షాప్ (Transforming Entrepreneurial Journeys Across States & Districts) లో భాగస్వాములు కావాలని జిల్లా పరిశ్రమల శాఖజిఎం సిద్ధార్థ్ తెలిపారు.లభించే ప్రయోజనాలుస్టార్టప్ అవగాహన శిక్షణ: వ్యాపారానికి బలమైన పునాదిని నిర్మించుకోవడానికి ఐడియా వ్యాలిడేషన్ అండ్ మెంటర్‌షిప్ రంగ నిపుణుల నుండి విలువైన సలహాలు, సూచనలు.ప్రభుత్వ పథకాలు అండ్ నిధులు (ఫండింగ్): మీ వ్యాపార వృద్ధికి అవసరమైన ప్రభుత్వ పథకాలపై అవగాహన.నెట్‌వర్కింగ్ అండ్ సపోర్ట్: తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తున్న స్టార్టప్మూవ్‌మెంట్‌లో వ్యాపార ఆలోచనలను తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి మీరు సిద్ధంగా ఉన్నారా,మీ స్టార్టప్‌ను ఎలా విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలో తెలుసుకోవడానికి 6వ తేదీన నిర్వహించనున్న తేజాస్ (TEJAS) వర్క్‌షాప్ (Transforming Entrepreneurial Journeys Across States & Districts) లో భాగస్వాములు కావాలని జిల్లా పరిశ్రమల శాఖ జిఎం జిఎం సిద్ధార్థ్ తెలిపారు.లభించే ప్రయోజనాలుస్టార్టప్ అవగాహన శిక్షణ: వ్యాపారానికి బలమైన పునాదిని నిర్మించుకోవడానికి ఐడియా వ్యాలిడేషన్ అండ్ మెంటర్‌షిప్ రంగ నిపుణుల నుండి విలువైన సలహాలు, సూచనలు.ప్రభుత్వ పథకాలు అండ్ నిధులు (ఫండింగ్): మీ వ్యాపార వృద్ధికి అవసరమైన ప్రభుత్వ పథకాలపై అవగాహన.నెట్‌వర్కింగ్ అండ్ సపోర్ట్: తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తున్న స్టార్టప్ మూవ్‌మెంట్‌లో భాగస్వామ్యం.సమయం: ఉదయం 10:00 నుండి సాయంత్రం 2:00 వరకు వేదిక: సామల గ్రాండ్, రిలయన్స్ స్మార్ట్ పాయింట్, మంజూరు నగర్, పర్కల్ – మహదేవ్‌పూర్ రోడ్ లో నిర్వహించబడే కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరు వ్యాపార సంబంధిత విషయాలను తెలుసుకోవాలని ఆయన తెలిపారు రిజిస్టర్ చేసుకోవడానికి పోస్టర్‌లోని QR కోడ్‌ని స్కాన్ చేయండి లేదా ఈ లింక్ క్లిక్ చేసి నమోదు చేసుకోండి: https://forms.gle/t cWvPwpSAEgPeFD88 సందేహాల కోసం 9441069654 సంప్రదించాలని ఆయన సూచించారు.

## మాజీ సర్పంచ్ గోపరి. నరసింహులు భార్య లక్ష్మిని పరామర్శించిన కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి.

**మెజిల్లా మీడియా టుడే జూలై 5**



నిజాంపేట్ మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోపరి. నరసింహులు సతీమణి గోపరి. లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారుఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఆయన, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీరి వెంట స్థానిక నాయకులు కల్వకుంట సర్పంచ్ అందే. కొండల్ రెడ్డి నిజాంపేట మండల యూత్ అధ్యక్షులు మావురం. రాజు,సంగు.స్వామి రెడ్డిశెట్టి . రవీందర్ , పంపరి.నగేష్ రామాయంపేట నాయకులు మద్దెల. రమేష్ నర్సారెడ్డి మెట్టు.యాదగిరి, బిక్షపతి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి రూ.5 వేల ఆర్థిక సహాయం

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 5**



మెదక్ పట్టణంలో 29వ వార్డు కుమ్మరిగడ్డ కు చెందిన పరాంకుశం రాజు గారి కుమారుడు సాయి అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వెంటనే స్పందించారు. బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ ఆర్థిక సహాయం అందించిన వారిలో 29వ వార్డు కౌన్సిలర్ బట్టి ఉదయ్ , తదితరులు ఉన్నారు.

## దండు శంకరమ్మకి బియ్యం మరియు ఆర్థిక సహాయం అందజేసిన నాయిని అరుణ యాదిరెడ్డి దంపతులు

**వీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దండు శంకరమ్మకి బియ్యం,మరియు డబ్బులు అందజేసిన నాయిని అరుణ యాదిరెడ్డి దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా రోజుల నుండి పింఛన్ రాక కూరగాయలకు కూడా డబ్బులు లేక తీవ్ర ఇబ్బంది పడుతూ మాతో తమ ఆవేదన చెప్పింది. మాకు తోచిన సహాయంగా డబ్బులు బియ్యం అందచేయడం జరిగిందని తెలిపారు.

## కేటీఆర్ కు స్వాగతం పలికిన మాజీ శాసన సభ్యులు గండ్ర

### కన్నెపల్లి పంపు హౌస్ సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు"

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 5:**



కాంగ్రెస్ సర్కార్ కు చేతకాక పోతే కేసీఆర్ కుఅప్పజెప్పండి,మోటార్లు ఆన్ చేసి వారం రోజుల్లోపే అన్ని జలాశయాలు నింపి చూపెడుతామని కేటీఆర్ అన్నారు.మేడిగడ్డ వద్ద లక్ష క్యూసెక్కులనీళ్లు ప్రవహిస్తూ వృధాగా పోతుంటే మోటార్లు ఎందుకు ఆన్ చేస్తలేరు అని ఈ సందర్భంగా అన్నారు.నీళ్లు ఎందుకు ఎత్తి పోస్తలేరని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చల్లో కన్నెపల్లి పంపు హౌస్ కార్యక్రమంలోమాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావుతో కలిసి పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి,భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 5 .**

మెదక్ జిల్లా, హవేలీ ఘనపూర్ మండలం రాయిన్ చెరువు గ్రామానికి చెందిన మోటాడిపల్లి మల్లారెడ్డి మృతి చెందగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే పట్లోల శశిధర్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొని పాడే మోశారు. మల్లారెడ్డి కుటుంబీకులను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ యొక్క ముఖ్య లక్ష్యం

### జిల్లాఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి . మీడియా టుడే జూలై 5:**

జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం అత్యంత పారదర్శకంగా,చురుకుగా జరుగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.?ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలోభాగంగాకొత్త ఓటర్లనుచేర్చడం,మరణించిన వారి పేర్లను ఓటరు జాబితా నుండి తొలగించడం మరియు ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు మార్పులు, చేర్పులు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.లి?ఫారాల పంపిణీ మరియు స్వీకరణలిజిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 98 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీవిజయవంతంగా పూర్తయిందని తెలిపారు.పంపిణీ చేసిన ఎన్యూమ రేషన్ ఫారాలను పూర్తి చేసి,తిరిగి స్వీకరించే ప్రక్రియ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోందని తెలిపారు.?డిజిటలైజేషన్ ప్రక్రియ సేకరించిన ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ సమాంతరంగా పకడ్బందీగా సాగుతోందని,ఇప్పటివరకు 9 శాతండిజిటలైజేషన్పూర్తయినట్లు తెలిపారు.దీనివల్ల ఓటర్ల జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందుతుందని ఆయన తెలిపారు? .జిల్లా వ్యాప్తంగా మొత్తం 317 మంది బూత్ లెవల్ అధికారులు ఈ ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఓటర్లకు మరియు ప్రజలు ఏదేని సలహాలు, సూచనలకు బూతు స్థాయి సిబ్బందిని కానీ మునిసిపల్, తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించొచ్చని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో తగిన సహాయం అందిస్తారని తెలిపారు.ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియపై ప్రజలు ఎలాంటి అపోహలుపెట్టుకోవద్దని, ఇది పూర్తిగా నిబంధనలకు లోబడి, అత్యంత పారదర్శకంగా జరుగుతున్న ప్రక్రియ అని, అర్హులైన వారందరూ తమ వివరాలను సకాలంలో అందించి, ఓటు హక్కు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.

## ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్‌ల జాతీయ కౌన్సిల్ సమావేశాలు

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**

ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 6 మరియు 7 వ తేదీల్లో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్నాయని ఈ సమావేశాలకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(టాప్ రా) ఆతిథ్యం ఇవ్వనుందని మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కె.రామదాసు ప్రధాన కార్యదర్శి ఎన్. కిష్టయ్య ఆర్థిక కార్యదర్శి పి.మృత్యుంజయరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశాలకు దేశంలోని 15 రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరు కానున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశాలలో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై కార్యాచరణ నిర్ణయించుకోనున్నారు. ముఖ్యంగా దేశంలోని వివిధ రాష్ట్రాలలో అమలు అవుతున్న ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య పథకాల మంచి చెడుల గురించి చర్చించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కొరకు ఒక సమగ్ర ఆరోగ్య పథకం ఎలా ఉండాలనేది నిర్ణయించి దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ప్రాతినిధ్యం చేయనున్నామని తెలిపారు. అదేవిధంగా సిపిఎస్ పెన్షన్ విధానం స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి, కమ్యూటేషన్ రికవరీ కాలాన్ని 15 సంవత్సరములనుడి 11 సంవత్సరములకు తగ్గించడానికి మరియు ఉద్యోగ విరమణ అనంతరం పెన్షనర్లు గౌరవప్రదమైన జీవనము గడపడానికి కావలసిన పరిస్థితులను కల్పించుకోవడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించ నున్నారు. ఈ సమావేశాలలో తీసుకునే కర్తవ్యాలపై చర్చించేందుకు ఏఐఎస్ జిపిఎఫ్ జాతీయ అధ్యక్షులు సురేంద్ర చౌదరి, ప్రధాన కార్యదర్శి వజీర్ సింగ్ కోశాధికారి అరుణ ఘోష్ లతో పాటు ఎ శ్రీకుమార్ ప్ర.కా. ఏఐఎస్ జిఎంఎఫ్ గారు మరియు రాష్ట్రంలోని వివిధ ప్రజాసంఘాల నాయకులు ఎం జగదీశ్వర్, ఇ శ్రీనివాస రావు, ఎండి ముజీబ్, చావా రవి, ఎంఎస్ రెడ్డి తదితర నాయకులు 7 వ తేదీన సుందరయ్య కళానిలయంలో మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం.ల వరకు జరిగే బహిరంగ సభలో పాల్గొని ఏఐఎస్ జిపిఎఫ్ తీసుకున్న కర్తవ్యాలపై పెన్షనర్లందరినీ ఉద్దేశించి సందేశాలు ఇవ్వనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల లోని పెన్షనర్లందరు ఈ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కొమ్మాలలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

### ఉత్సవంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు



**మీడియా టుడే న్యూస్,గీసుగొండ, జూలై 05**

కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఆధ్యాత్మిక శోభతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శిథిలావస్థకు చేరిన పాత ధ్వజస్తంభం స్థానంలో జూలై 2 నుంచి 5వ తేదీ వరకు వేదశాస్త్రోక్తంగా యాగాలు,హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవనాని రామానుజ జీయర్ స్వామివారి దివ్య సాన్నిధ్యంలో నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఈ మహోత్సవంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, సునంద దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు.రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించిన ఎమ్మెల్యే దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రసాద్,ఆలయ ప్రధాన అర్చకులు కాందూరి రామాచార్యులు,విష్ణుచారి, ఫణీంద్రచారి, ఊకల్ శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు సుదర్శనాచార్యులు,శ్రీహర్ష, కొమ్మాల సర్పంచ్ యమునా--ప్రవీణ్ దంపతులు, సూర్యతండా సర్పంచ్ రాఘవేంద్ర, అంకతి నాగేశ్వరరావు,విరాటి లింగా రెడ్డి,సాయిలి ప్రభాకర్, పుర ప్రముఖులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ వైభవంగా నిర్వహణ

**మీడియా టుడే న్యూస్, గీసుకొండ జూలై, 05**

మండలంలోని కొమ్మాల గ్రామ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శిథిలావస్థకు చేరిన పాత ధ్వజస్తంభం స్థానంలో నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించేందుకు జూలై 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు వైదిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.జూలై 5వ తేదీ ఆదివారం ఉదయం 7:05 గంటలకు శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో యంత్ర ప్రతిష్ఠ, నూతన ధ్వజస్తంభ స్థాపన శాస్త్రోక్తంగా జరిగింది.ఈ ధ్వజస్తంభ ప్రతిష్ఠను దాత స్వర్గీయ వేములపల్లి సంపత్ కుమార్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, కోడలు వేములపల్లి సంతోష్ కుమార్ -- మాధవి దంపతులు నిర్వహించారు.నూతన ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ, శాంతి కళ్యాణం సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, సునంద దంపతులు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.శాంతి కళ్యాణ కార్యక్రమాన్ని దేవస్థాన అర్చకులు కాండూరి రామా చార్యులు, విష్ణు, ఫణీంద్ర శాస్త్రోక్తంగా నిర్వహించారు. వరంగల్ డివిజన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి నందనం కవిత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ వేడుకలకు వివిధ గ్రామాల సర్పంచులు, కొమ్మాల గ్రామ సర్పంచ్ యమునా ప్రవీణ్ దంపతులు, సూర్య తండా సర్పంచ్ రాఘవేంద్ర దంపతులు,వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, మండలాల ప్రజా ప్రతినిధులు, భక్తులు,అధిక ప్రజ ాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కార్యక్రమ నిర్వహణలో కోనేటి వెంకటగిరి, వీరాటి లింగారెడ్డి, అంకతి నాగేశ్వరరావు, సాయిలీ ప్రభాకర్ తదితరులు, వివిధ గ్రామాల ప్రము ఖులు విశేషంగా సహకరించా రూ.ార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, భక్తులకు, అలాగే ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన అర్చకులు, దేవస్థాన సిబ్బందికి దేవస్థానం తరపున కార్యనిర్వహణాధికారి ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ ఎక్సక్యూటివ్ మెంబెర్గా డా. శ్రీవాణి

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 05 :**



కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగపు అధిపతిగా, అదనపు పరీక్షల నియంత్రణాధికారిగావిధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ శ్రీవాణినీ తెలంగాణ రాష్ట్రం నుండి కార్యనిర్వాహక మండలి సభ్యురాలుగా నియమించారు. డిసెంబర్ 2025-చెన్నైలో జరిగిన ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ (×జూూ) యొక్క 108వ వార్షిక జాతీయ సమావేశాలలో జరిగిన ఎలక్షన్స్ లో శ్రీవాణి వ్యక్తిగత బయోడేటా, అసోసియేషన్ లోని మిగతా సభ్యుల ప్రతిపాదన ఆధారంగా జరిగిన ఓటింగ్లో తెలంగాణ రాష్ట్రం నుండి డాక్టర్ శ్రీవాణి ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్టు అసోసియేషన్ న్యూస్ లెటర్స్ లో తెలిపారు. డాక్టర్ శ్రీవాణి కార్యనిర్వాహక మండలి సభ్యురాలుగా రాబోవు మూడు సంవత్సరాల కాలానికి అసోసియేషన్ తరపున సదస్సులు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ అనేది 1917లో స్థాపించడం జరిగింది. ఇది భారతదేశంలో అతి ప్రముఖ,పురాతన అసోసియేషన్. ఈ అసోసియేషన్ కు భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, ఆర్బిఐ మాజీ గవర్నర్ రంగరాజన్ , నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ అధ్యక్షులుగా పని చేసినారు. శ్రీవాణి నియామకం పట్ల విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు.ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసినారు. విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని , విద్యార్థులు శ్రీవాణి కి శుభాకాంక్షలు తెలియజేసారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ

**రోజురోజుకు కొత్త తరహా మోసాలు - ఏపీకే ఫైల్స్, క్యూఆర్ కోడ్‌లతో ఉచ్చు**

**1930కు వెంటనే ఫిర్యాదు చేయాలి - మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**

**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూలై 5**



సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ సూచించారు. బ్యాంకు అధికారులు, ప్రభుత్వ సంస్థలు, లోన్ కంపెనీల ప్రతినిధులమంటూ ఫోన్ చేసి ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటి గోప్యమైన సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దన్నారు.ఇటీవలి కాలంలో ఏపీకే ఫైల్స్ పంపించడం, క్యూఆర్ కోడ్‌లు స్కాన్ చేయించడం, నకిలీ లోన్ యాప్‌లు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఓఎల్ఎక్స్ వంటి వేదికల ద్వారా మోసాలు పెరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిల్ చేయడం, గిఫ్ట్ హ్యాంపర్లు, కేవైసీ అప్‌డేట్, రివార్డు పాయింట్ల పేరుతో ప్రజల నుంచి డబ్బులు కాజేసే ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. తెలియని వ్యక్తులు పంపిన లింకులు, ఫైల్స్ లేదా యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని హెచ్చరించారు.బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఓటీపీ, యూపీఐ పిన్, ఏటీఎం కార్డు వివరాలు, సీవీవీ నంబర్, పాస్‌వర్డ్ వంటి వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద కాల్స్ లేదా సందేశాలు వస్తే వెంటనే వాటిని నిర్లక్ష్యం చేసి సంబంధిత అధికారిక సంస్థను సంప్రదించాలని తెలిపారు.ఆర్థిక సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా ష్ష్ష.ఎఎవతీఎతీఱఎవ.ర్తశీఙ.ఱఅలో ఫిర్యాదు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే, ముఖ్యంగా "గోల్డెన్ అవర్"లో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల అప్రమత్తత, అవగాహన, సకాలంలో ఫిర్యాదు చేయడం కీలకమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు

## బైరాం నగరం కురుమ సంఘం నూతన అధ్యక్షులుగా నంద మహేందర్ ఎన్నిక



**మీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బైరాం నగరం కురుమ సంఘం ఆదివారం రోజు నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన కమిటి అధ్యక్షుడుగా - నంద. మహేందర్, ఉపాధ్యక్షులుగా - నంద. సత్యనారాయణ, కార్యదర్శిగా - గవ్వల. సోములు,సహాయ కార్యదర్శిగా - గవ్వల. చిన్న భుమయ్య,కోశాధికారిగా - నంద. నర్సింహులు,ముఖ్య సలహాదారుడుగా - గవ్వల. ప్రభాకర్,సలహాదారులుగా - నంద. మైసయ్య,పెదబోయిన. శ్రీను,గవ్వల. భూమయ్య,నంద. పెద్ద మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు ఎలగందుల మధుసుదన్ కుటుంబాన్ని పరామర్శించి5వేల ఆర్థిక సహాయం అందచేసిన బిఆర్ఎస్ నాయకులు



**మీడియా టుడే, జూలై05/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామంలో విద్యుత్ రిటైర్డ్ ఉద్యోగి ఒబీఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలగందుల మధుసూదన్ నిన్న రాత్రి గుండె పోటుతో అకస్మాత్తుగా మరణించారు.వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ తరపున పరామర్శించి 5000? రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు,కొరటికల్ మాజీ సర్పంచులు కోల సత్తయ్య గౌడ్, కోడిమాల యాదగిరి గౌడ్,పెండెం పురుషోత్తం,మరియు మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి, వార్డు సభ్యులు చిన్నం యాదగిరి, చుంచు నాగరాజు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి,సీనియర్ నాయకులు బెజ్జరబోయిన లక్ష్మణ్,పెద్దిరెడ్డి నారాయణరెడ్డి,సయ్యద్ బిక్కు, నాగుల ఏడుకొండలరావు, లగ్గాల సోమయ్య, పన్నాల ఎల్లారెడ్డి,ఎలిమినేటి గోపాల్, సుల్తాని సత్తయ్య,చామకూర వెంకటస్వామి,జిల్లపల్లి నర్సయ్య,ఎలగందుల రాఘవులు,ఎలగందులు దయాకర్,నాగుల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో రూ.22.50 కోట్లతో మంజీరా నదిపై కొత్త బ్రిడ్జ్ ద్వారా సుమారు 10 గ్రామాలకు సులభతరమైన రాకపోకలు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 5**



మెదక్ నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి మరో కీలక అడుగు పడింది. ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కృషి ఫలితంగా ధర్మారెడ్డి--ముద్దాపూర్ మార్గంలో వెంకంపల్లి మీదుగా పాపన్నపేట వైపు మంజీరా నదిపై హై లెవల్ బ్రిడ్జి తో పాటు రోడ్డు నిర్మాణానికి రూ.22.50 కోట్ల నిధులకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది.గత రెండు దశాబ్దాలుగా వరదల సమయంలో పాపన్నపేట, ముద్దాపూర్‌తో పాటు పరిసర 10కుపైగా గ్రామాల ప్రజలు తీవ్ర రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ, “మెదక్ అభివృద్ధే మా లక్ష్యం. రైతులు, విద్యార్థులు, రోగులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు ప్రభుత్వం సహకారంతో ఈ ప్రాజెక్టును సాధించాం. ఈ వంతెన నిర్మాణంతో ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన రవాణా సౌకర్యం కలుగుతుంది. నియోజకవర్గ అభివృద్ధిలో ఇది మరో మైలురాయిగా నిలుస్తుంది” అని తెలిపారు. ఈ నిర్ణయంపై పాపన్నపేట మండలం, ముద్దాపూర్ మరియు పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మైనంపల్లి రోహిత్ చిత్రపటానికి పాల భిషేకం చేశారు

## శివాజీ మహరాజ్ విగ్రహం ఆవిష్కరణ

**- శివాజీ మహరాజ్ అందరికీ ఆదర్శ మూర్తి వారిని ఆదర్శంగా తీసుకోవాలి**

**- ఎమ్మెల్యే రాజసింగ్**



**మహబూబ్‌నగర్. జూలై05(మీడియా టుడే):-**
మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని వెన్నాచేడ్ గ్రామంలో చత్రపతి శివాజి మహరాజ్ యొక్క విగ్రహం ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజసింగ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రతి హిందువుల అందరికీ ఆదర్శ మూర్తిని అని ఛత్రపతి శివాజీ మహరాజ్ ప్రతి హిందూ లౌకిక మతపరమైన వాదంతో మనం సమాజంలో జరిగే అనాయ్యం పాట్లు పోరాటం చేయాలి. వారిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. సమాజంలో ప్రతి అమ్మాయిలు మన సంస్కృతిని. సంప్రదాయాలు పట్టించాలి తెలిపారు. మీరు యూట్యూబ్లో గాని. గూగుల్ లో గాని ఇంస్టాగ్రామ్ లో గాని ఛత్రపతి శివాజీ మహారాజ్ హిస్టరీ గురించి తెలుసుకోండి. సంభాజీ మహారాజ్ హిస్టరీ ఇంకా కూడా మీరు తెలుసుకోండి. మన హిందూ రక్తం మరుగుతుంది.అని తెలుసుకొని తర్వాత మన హిందూ బంధువులకు హితోపదేశం చేసి సంస్కృతి సంప్రదాయాలతో కాపాడాలని వారు తెలిపారు. కార్యక్రమంలో అధిత్యపరాశ్రీ ,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.శివాజీ యువజన సంఘం అధ్యక్షుడులు కేశవులు. గ్రామ సర్పంచ్ నవనీత, భయాన్ని శ్రీనివాస్ రెడ్డి. మారుతీ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి

**పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి -రైతులకు అండగా ఉంటాం.**

**మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి.**

**న్యూ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూలై 5**
మెదక్ జిల్లా నిజాంపేట మండల అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పర్యటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలు, పల్లెలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ వాటి అమలులో విఫలమైందని విమర్శించారు. నిజాంపేట మండలానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఏర్పాటుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని, అయితే ప్రస్తుత ఎమ్మెల్యే దానిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పీహెచ్‌సీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మంజూరైన అభివృద్ధి పనులకే ప్రస్తుతం శంకుస్థాపనలు చేస్తున్నారని, రైతులు పండించిన మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తోందన్నారు. రామాయంపేట డివిజన్ ఏర్పాటుకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే కృషి చేసిందని తెలిపారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ గేరిగంటి అనూష భర్త లక్ష్మీనర్సింలు, పార్టీ కార్యకర్తలు పంపరి బెస్త శంకరయ్యను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మనోధైర్యాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,



పట్టణ అధ్యక్షులు. నాగరాజు,మాజీ ఎంపీపీ బిజ్జ సంపత్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్, సొసైటీ చైర్మన్ బాపు రెడ్డి, మాజీ సర్పంచ్ గేమ్ సింగ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బజార్ రంజిత్ గౌడ్, నాయకులు వెంకటస్వామి గౌడ్, నాయిని లక్ష్మణ్, పున్న వెంకటస్వామి,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ బండారి తిరుమల్, నరేందర్ నాయక్, పంపరి శివకుమార్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలి



**రాయికల్-మీడియా టుడే-జూలై 5:**
రాయికల్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో ఆదివారం సఖి సంకల్ప మహిళా కమ్యూనిటీ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. మొత్తం 15 వ్యాపార స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు సంస్థ వ్యవస్థాపకురాలు సుకన్య సిద్ధార్థ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమలోని ప్రతిభను వెలికితీసుకుని స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. స్టాల్స్‌లో మహిళల చేత తయారైన వస్తువులు, హ్యాండీక్రాఫ్ట్స్, జూట్ ఉత్పత్తులు, గృహోపయోగ వస్తువులు, ఫ్యాషన్ ఉత్పత్తులు తదితర వాటిని ప్రదర్శనతో పాటు విక్రయానికి ఉంచినట్లు పేర్కొన్నారు. సఖి సంకల్ప సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు డిజిటల్ స్కిల్స్, కంప్యూటర్ కోర్సులు, బ్యూటీషియన్, టైలరింగ్, జూట్ బ్యాగ్ తయారీ, సోషల్ మీడియా ప్రమోషన్, ఈ-కామర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్క్ ఫ్రం హోమ్ అవకాశాలు వంటి పలు రంగాల్లో శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా త్వరలో రాయికల్‌లో సఖి సంకల్ప ఆధ్వర్యంలో జూట్ బ్యాగ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు సుకన్య సిద్ధార్థ్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పర్యావరణ హిత ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొని స్టాల్స్‌ను సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

# మిత్రుడి జ్ఞాపకాలకు మానవతా నివాళి

**శీను కుటుంబానికి చేయూత అందించిన సహపాఠులు**

**డోర్నకల్ జూలై 5**
కలిసి చదివిన రోజుల అనుబంధం కాలగర్భంలో కలిసిపోలేదని, నిజమైన స్నేహం ఆపదలోనే తన గొప్పదనాన్ని చాటుకుంటుందని 2006--2007 విద్యా సంవత్సరానికి చెందిన పదోతరగతి మిత్రబృందం నిరూపించింది. డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన తమ ఆత్మీయ సహపాఠి ఏరసంగి శీను ఇటీవల అకాల మరణం చెందడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన మిత్రులు, ఆయన కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.ఈ మేరకు మిత్రబృందం స్వచ్ఛందంగా విరాళాలు సేకరించగా, అంబటి నరేష్, తేలూరి నవీన్, మంద ప్రకాష్, పోన్నం సైదులు, కొలిపాక జనార్దన్, వరికుప్పల శేఖర్, మద్ది లచ్చిరెడ్డి, ఎస్కే మదార్ సాహెబ్, పందిరి నాగేందర్, జరుపుల రవీందర్, కొలిపాక సాంబశివరావు, సంతోష్, జల్లా వెంకటేష్, నూకల భరత్, బారీ నరేష్, కొలిపాక శ్రీనాథ్, భూక్యా సురేష్, జమల్ భయ్యా, మహేష్, సుమాన్ తలా రూ.500 చొప్పున అందించి మొత్తం రూ.11,200 సమకూర్చారు.ఆదివారం మిత్రబృందం సభ్యులు శీను నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సేకరించిన రూ.11,200 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైనప్పుడు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, “ఏరసంగి శీను మృతి మా అందరికీ తీరని లోటు. అతను లేనప్పటికీ అతని జ్ఞాపకాలు, అతనితో ఉన్న స్నేహబంధం ఎప్పటికీ చెరిగిపోవు. అతని కుటుంబం ఎలాంటి కష్టాల్లో ఉన్నా మా వంతు అండగా నిలుస్తాం” అని భావోద్వేగంతో తెలిపారు.మిత్రబృందం చేపట్టిన



ఈ మానవతా కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, స్నేహానికి, సామాజిక బాధ్యతకు ఇది ఆదర్శప్రాయమైన ఉదాహరణగా కొనియాడారు.

# దళిత గిరిజనులపై దాడులు

**దౌర్జన్యాలకు పాల్పడితే సహించం**

**ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్**



**కురవి,జూలై 5,(**
దళితులు,గిరిజనులపై వేధింపులు,దాడులు, మోసాలకు పాల్పడే వారిపై వెంటనే ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం కురవి మండల కేంద్రంలో నిర్వహించిన ఎల్ హెచ్ పి ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు...రాజ్యాంగం కల్పించిన హక్కులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఇప్పటికీ దళితులు, గిరిజనులపై దాడులు, అవమానాలు,ఆర్థిక దోపిడీలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలకు పాల్పడే వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించకపోతే ఇలాంటి ఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు.గిరిజనులు ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని, అయితే వారికి నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు విక్రయించి మోసం చేస్తున్నారని విమర్శించారు.గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే సబ్సిడీలు మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమయ్యేలా పారదర్శక వ్యవస్థను అమలు చేయాలని కోరారు.గిరిజన యువత చేపట్టే వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్ని విధాలా సహకరించాలని, దళిత, గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రత్యేక విధానాలు రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, గిరిజన తండాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి మౌలిక వసతుల అభివృద్ధికి భారీ నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు బానోతు రాందాస్ నాయక్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ మంగీలాల్ నాయక్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు లూనావత్ శంకర్ నాయక్, మురళీకృష్ణ, వినోద్, ఉపేందర్, నరేష్, వీరన్న, గణేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి సమస్య పరిష్కరించండి

**- అధికారుల నిర్లక్ష్యంపై అబ్బాయిపాలెం మహిళల ఆందోళన**



**మరిపెడ,జూలై5**
మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో గత ఆరు నెలలుగా నెలకొన్న తాగునీటి సమస్యపై ఆదివారం గ్రామ మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.గ్రామంలోని నాలుగో వార్డులో తాగునీరు సక్రమంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారుల దృష్టికిసమస్యను తీసుకెళ్లారు. మహిళలు మాట్లాడుతూ..గ్రామంలో పైప్‌లైన్ సౌకర్యం ఉన్నప్పటికీ ప్రధాన వాల్వ్ మెయిన్ వాల్వ్ మార్చి నీటి ఒత్తిడి ప్రెషర్ పెంచాలని పలుమార్లు గ్రామపంచాయతీ పాలకవర్గం, కార్యదర్శి,సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.దీంతో ఇళ్లలో తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,నీటి నిల్వ ట్యాంకులు ఖాళీగా ఉంటున్నాయని వాపోయారు.ఈ సందర్భంగా సీపీఎం వార్డు సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ మాట్లాడుతూ..గ్రామ ప్రజలు నెలల తరబడి తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులునిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారని విమర్శించారు. సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ప్రధాన వాల్వ్ మార్పు చేసి,నీటి సరఫరాను పునరుద్ధరించి గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ ఆందోళనలో వంగూరు ఉప్పలయ్య, ఉప్పలమ్మ,తిప్పర్తి మైసమ్మ,జిన్నా ఉపేంద్ర,సోమయ్య, ధనమ్మ, మైసయ్య,తీగల పూలమ్మ, భిక్షం,గంగ రాము,సుజాత,సైదులు, జ్యోతి,యాకయ్య తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

# బనానా షేక్ లేదా అరటి పండ్లు..

## రెండింటిలో ఏవి ఎక్కువ మేలు చేస్తాయి..?



మన ఆరోగ్యానికి అరటిపండ్లు ఎంతో మేలు చేస్తాయన్న సంగతి మనకు తెలిసిందే. అరటిపండ్లల్లో ఫైబర్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు కలుగుతుంది. పేగు ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి సులభంగా జీర్ణమవుతాయి కనుక వీటిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అల్పాహారంగా, చిరుతిండిగా లేదా జిమ్ చేసిన తరువాత వీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే కొంత మంది అరటిపండును నేరుగా తినడానికి ఇష్టపడరు. అరటిపండ్లతో బనానా షేక్ వంటి వాటిని తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. అయితే అరటిపండ్లను నేరుగా తినడం మంచిదా.. స్నాక్స్ రూపంలో తీసుకోవడం మంచిదా.. అన్న సందేహాలు కూడా మనలో చాలా మందికి వస్తూ ఉంటాయి.

### మిల్క్ షేక్ వద్దు..

అరటిపండును ఏ విధంగా తీసుకోవడం మన ఆరోగ్యానికి, జీర్ణవ్యవస్థకు మంచిదో.. నిపుణులు దీని గురించి ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అరటిపండును ఏ రూపంలో తీసుకోవాలో వ్యక్తి శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు అరటిపండును నేరుగా తీసుకోవడం మంచిది. జిమ్ కి వెళ్లే వారు, భారీ వ్యాయామాలు చేసే వారికి క్యాలరీలు ఎక్కువగా అవసరమవుతాయి. కనుక వ్యాయామాలు చేసేవారు అరటి పండును మిల్క్ షేక్ రూపంలో తీసుకోవడం మంచిదని నిపుణులు అభిప్రాయపడు తున్నారు. ఇక ఆయుర్వేదం ప్రకారం అరటిపండును నమలి తినడం మంచిదని వారు చెబుతున్నారు. అరటిపండును నమలడం వల్ల లాలాజలంలో ఉండే సమ్మేళనాలు సక్రియం చేయబడతాయి. దీంతో జీర్ణక్రియ సులభతరం అవుతుంది.

### జీర్ణ క్రియకు ఆటంకం..

అరటిపండును నమలడం వల్ల దానిలో ఉండే మొత్తం పోషకాలు శరీరానికి చక్కగా అందుతాయి. అరటిపండుతో స్మూతీ, షేక్ వంటివి చేసి తీసుకోవడం వల్ల దానిని నమలాల్సిన అవసరం లేదు. ఇది జీర్ణవ్యవస్థపై అదనపు భారాన్ని కలిగిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఆయుర్వేదం ప్రకారం రెండు రెండు వేరువేరు పదార్థాలను కలిపి తీసుకోవడం వల్ల శరీర సహజ సమతుల్యం దెబ్బతింటుంది. అరటిపండును పాలతో కలిపి మిక్స్ చేసి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీంతో కఫం పెరుగుతుంది. ఇది సైనస్, జలుబు, అలర్జీ వంటి వాటికి దారి తీస్తుంది. బనానా షేక్ పొట్టలోకి చేరిన తరువాత అరటిపండులో ఉండే మాలిక్, సిట్రిక్ ఆమ్లాలు పాలతో కలిసి పెరుగుగా మారుతుంది. దీంతో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. బనానా షేక్ జీర్ణం అవ్వడానికి సమయం పట్టడంతో పాటు పోషకాలను కూడా శరీరం సరిగ్గా గ్రహించదు. కనుక అరటిపండును నేరుగా తీసుకోవడమే మంచిదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్యాలరీలు ఎక్కువగా కావాల్సిన వారు అరటిపండును తిన్న రెండు గంటల తరువాత పాలు తాగడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇలా చేయడం వల్ల జీర్ణ సమస్యలు రాకుండా ఉండడంతో పాటు శరీరానికి పోషకాలు కూడా చక్కగా అందుతాయి. పొట్ట సంబంధిత సమస్యలతో బాధపడే వారు బనానా షేక్ ను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# పచ్చసొన వద్దనకండి!

గుడ్డులో పచ్చసొన తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందని, అది గుండెకు ప్రమాదమని భావించి చాలామంది దాన్ని పకన పెడతారు. మరీ ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారు గుడ్డులోని తెల్లసొనను మాత్రమే తిని పచ్చసొనను పారేస్తుంటారు. కానీ పచ్చసొనతో కలిపి తింటేనే గుడ్డు సంపూర్ణ ఆహారం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. కేవలం తెల్లసొన మాత్రమే తినడం వల్ల ప్రయోజనం కంటే నష్టమే ఎకువ. తెల్లసొన ఒక ఇన్‌ఫ్లమేటరీ ప్రొటీన్. దీనికి శరీరంలో మంటను కలిగించే స్వభావం ఉంటుంది. దీన్ని పచ్చసొనతో కలిపి తిన్నప్పుడు మాత్రమే అది సమతుల్యమైన, సంపూర్ణ ఆహారంగా మారుతుంది. పచ్చసొనలో కొలెస్ట్రాల్ ఉంటుందనే కారణంతో దాన్ని అందరూ విలన్‌గా చూస్తారు. కానీ, వాస్తవానికి గుడ్డులోని మెజారిటీ పోషకాలు అందులోనే ఉంటాయి. తెల్లసొనతో పోలిస్తే పచ్చసొనలో విటమిన్ ఎ, విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. మన శరీరానికి అవసరమైన కొలెస్ట్రాల్‌లో దాదాపు 85 శాతం మన కాలేయమే సొంతంగా తయారు చేస్తుంది. కేవలం 15 శాతం మాత్రమే మనం తినే ఆహారం ద్వారా అందుతుంది. శరీరం తనంతట తానుగా తయారు చేసుకునేది ఆరోగ్యానికి ఎప్పుడూ హానికరం కాదు. కణాల నిర్మాణం, హార్మోన్ల ఉత్పత్తి, మెదడు పనితీరు, రోగనిరోధక శక్తి మెరుగుపడటానికి కొలెస్ట్రాల్ ఎంతో కీలకంగా వ్యవహరిస్తుంది. ఆరోగ్యంగా ఉండాలంటే పచ్చసొనను విస్మరించకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు బరువు తగ్గాలనుకున్నా, మీ కండరాలు దృఢంగా తయారవ్వాలన్నా గుడ్డును పచ్చసొనతో కలిపి పూర్తిగా తినడమే శ్రేయసరం. మార్కెట్లో దొరికే కృత్రిమ ప్రొటీన్ల కంటే ప్రకృతి సిద్ధంగా ఉత్పత్తి అయ్యే గుడ్డు ద్వారా లభించే పచ్చసొన ఎంతో మేలు చేస్తుంది.

# డయాబెటిస్ వచ్చేందుకు చాలా ఏళ్ల ముందే ఈ లక్షణాలు కనిపిస్తాయి..!



మన ఆరోగ్యంలో చిన్న చిన్న మార్పులు జరుగుతున్నప్పటికీ వాటిని మనం అంతగా పట్టించుకోం. కానీఈ మార్పులే కొన్నిసార్లు తీవ్ర అనారోగ్యాన్ని సూచిస్తాయి. లక్షణాలు కనబడకుండా చిన్న చిన్న మార్పులతో వచ్చే అనారోగ్య సమస్యల్లో డయాబెటిస్ ఒకటి. ఈ వ్యాధి చాలా నెమ్మదిగా అభివృద్ది చెందుతుంది. శక్తి స్థాయిలు తగ్గడం, నరాలు, చూపు, రోగనిరోధక శక్తిపై మొదటగా ప్రభావాన్ని చూపిస్తుంది. కానీ ఈ లక్షణాలను ఎవరూ పట్టించుకోరు. నిజానికి డయాబెటిస్ వచ్చే ముందు నుండే శరీరం మెటాబాలిక్ ఒత్తిడిని సూచించడం మొదలుపెడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం టైప్ 2 డయాబెటిస్ వచ్చే 13 సంవత్సరాల ముందు నుండే శరీరంలో ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరగడం మొదలవుతుంది. అలాగే చిన్న వయసులో రోగనిరోధక శక్తిలో వచ్చే మార్పులు టైప్ 1 డయాబెటిస్ ను సూచిస్తాయి. డయాబెటిస్ బారిన పడే ముందు మన శరీరంలో రోజువారి ఆరోగ్యంలో వచ్చే చిన్న చిన్న మార్పుల గురించి తెలుసుకుందాం.

### శరీరం భారంగా అనిపించడం..

డయాబెటిస్ నిర్ధారణకు ముందే గుండెపై ఒత్తిడి మొదలవుతుంది. ఇన్సులిన్ రెసిస్టెన్స్ గుండె పనితీరును ప్రభావితం చేస్తుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, విశ్రాంతి తీసుకున్నప్పటికీ అలసటగా ఉండడం, మెట్లు ఎక్కేటప్పుడు శరీరం భారంగా అనిపించడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. చాలా మంది వీటిని పని ఒత్తిడి, వయసు పైబడడం వల్ల ఇలా జరుగుతుందని భావిస్తారు. అలాగే మెటబాలిక్ అసమతుల్యత కారణంగా నరాలలో, చర్మంలో మార్పులు వస్తాయి. పాదాలు, వేళ్లల్లో మంట, తిమ్మిర్లు రావడం, మెడ, చంకలు వంటి భాగాల్లో చర్మం నల్లగా మారడం, చర్మం పొడిగా, దురదగా ఉండడం వంటివి జరుగుతాయి. ఇవన్నీ కూడా చాలా నెమ్మదిగా అభివృద్ది చెందుతాయి. కనుక వీటిని ఎవరూ అంతగా పట్టించుకోరు. తద్వారా డయాబెటిస్ తీవ్రత పెరుగుతుంది.


### రోగ నిరోధక శక్తి తగ్గడం..

రక్తంలో గ్లూకోజ్ నియంత్రణ సరిగ్గా లేకపోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది. తెల్లరక్తకణాల పనితీరు దెబ్బతింటుంది. దీంతో తరచూ యూరిన్ ఇన్ఫెక్షన్ లు రావడం, దంతాలు, చిగుళ్ల ఇన్ఫెక్షన్ లు రావడం, తరచూ ఫంగల్ ఇన్ఫెక్షన్ లు రావడం, చిన్న ఇన్ఫెక్షన్ లు కూడా ఆలస్యంగా తగ్గడం వంటివి జరుగుతాయి. ఇక గ్లూకోజ్ లో వచ్చే మార్పులు కంటిచూపుపై కూడా ప్రభావాన్ని చూపిస్తాయి. కళ్లు మసకగా కనిపించడం, చూపులో మార్పు రావడం వంటివి జరుగుతాయి.

స్క్రీన్ ఎక్కువగా చూడడం వల్ల ఇలా జరుగుతుందని అనుకుంటారు. కానీ శరీరంలో మెటబాలిక్ అసమతుల్యతల వల్ల కూడా ఇలా జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. కనుక శరీరంలో కనిపించే ఈ మార్పులను గుర్తించడం చాలా అవసరం. లక్షణాలు మరీ ఎక్కువగా ఉంటే వైద్యుడిని సంప్రదించి ఫాస్టింగ్ గ్లూకోజ్, ఎహెచ్1సి వంటి రక్తపరీక్షలు చేయించుకోవాలి. జన్యుపరంగా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉన్న వారు ఈ లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. డయాబెటిస్ ప్రారంభ దశలో ఉన్నప్పుడే గుర్తించడం వల్ల చికిత్స, జీవనశైలిలో మార్పుల కారణంగా వ్యాధి తీవ్రత పెరగకుండా ఉంటుందని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే

# తరచూ ఈ ఆహారాలను తీసుకోవాల్సిందే..!



మన శరీరం సక్రమంగా పనిచేయడానికి సహాయపడే అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు కూడా ఒకటి. ఇవి మన శరీరంలో అతి ముఖ్యమైన విధులను నిర్వర్తిస్తాయి. వ్యర్థాలను బయటకు పంపించడం, రక్తపోటును అదుపులో ఉంచడం, శరీరంలో ద్రవాలను సమతుల్యంగా ఉంచడం, శరీర జీవక్రియలకు మద్దతు ఇవ్వడం వంటి అనేక విధులను మూత్రపిండాలు నిర్వర్తిస్తాయి. అయితే ప్రస్తుత కాలంలో మనలో చాలా మంది మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారు. జంక్ ఫుడ్ ను, ప్రాసెస్ చేసిన ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా పడుతోంది. దీంతో మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతింటోంది. వాటి పనితీరు కూడా తగ్గుతోంది. మూత్రపిండాల ఆరోగ్యంపై మొత్తం శరీరం ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. కనుక మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహారాలను తీసుకోవడం వల్ల మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉంటాయి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ముఖ్యమైన ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### కీరదోస, నిమ్మకాయలు..

మనకు చాలా తక్కువ ధరలో ఏడాది పొడవునా లభించే కూరగాయల్లో కీరదోసకాయ ఒకటి. వీటిలో నీటిశాతం ఎక్కువగా ఉంటుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయి.

కీరదోసకాయలను తీసుకోవడం వల్ల శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. కీరదోసకాయలలో పొటాషియం తక్కువగా ఉంటుంది కనుక మూత్రపిండ సంబంధిత సమస్యలతో బాధపడే వారు కూడా వీటిని తీసుకోవచ్చు. నిమ్మకాయలు కూడా మూత్రపిండాల ఆరోగ్యానికి మద్దతును ఇస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్ల సమస్య నుండి కూడా బయటపడవచ్చు. నిమ్మకాయల్లో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా చేయడంలో దోహదపడుతుంది. రోజూ గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యంతోపాటు వాటి పనితీరు కూడా మెరుగుపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి మూత్రపిండాల కణాలు దెబ్బతినకుండా రక్షిస్తాయి.

### కొత్తిమీర..

అలాగే కొత్తిమీరను తీసుకోవడం వల్ల కూడా మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది మూత్రం ఉత్పత్తిని పెంచుతుంది. శరీరంలో ఉండే అదనపు ద్రవాలు, వ్యర్థాలు, విషాలు మూత్రం ద్వారా బయటకు పంపించడంలో కొత్తిమీర ఎంతో సహాయపడుతుంది. దీంతో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా ఉంటాయి. కొత్తిమీరలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపులను తగ్గించడంతో పాటు కణజాల నష్టం జరగకుండా కాపాడడంలో కూడా సహాయపడతాయి. దీనిలో నైట్రేట్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో ఉపయోగపడతాయి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు అలాగే మూత్రపిండ సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ ఆహారాలను తీసుకుంటూనే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం, రక్తపోటును అదుపులో ఉంచుకోవడం, నీటిని తాగడం, ధూమపానాన్ని మానేయడం వంటివి చేయడం వల్ల మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు కూడా రాకుండా ఉంటాయని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే.. ఎప్పటికప్పుడు వీటిని తీసుకోవాల్సిందే..!

మన శరీరంలో కాలేయం అనేక విధులను నిర్వర్తిస్తుంది. శరీరం నుండి విషాన్ని బయటకు పంపించడం, శరీర జీవక్రియలను నిర్వహించడం, జీర్ణక్రియకు మద్దతు ఇవ్వడం, శరీరానికి అవసరమైన పోషకాలను నిల్వ చేయడం ఇలా అనేక రకాల విధులను ప్రతిరోజూ నిర్విరామంగా నిర్వర్తిస్తుంది. కాలేయ ఆరోగ్యం ఏ మాత్రం దెబ్బతిన్నా మొత్తం శరీర ఆరోగ్యం దెబ్బతిం టుంది. కనుక కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. సరైన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కొన్ని సులభంగా తయారు చేసుకునే పానీయాలను తీసుకోవడం ద్వారా కాలేయాన్ని శుభ్రపరుచుకోవడంతో పాటు కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పానీయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### నీరు, గ్రీన్ టీ..

కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే నీటిని ఎక్కువగా తాగాలి. నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండడంతో పాటు శరీరం నుండి విషాలు ఎక్కువగా బయటకు తొలగిపోతాయి. అలాగే క్రీమ్, చక్కెర వంటివి లేకుండా బ్లాక్ కాఫీ తాగడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా చేయడంలో సహాయపడతాయి. దీంతో ఫ్యాటీ లివర్, సిర్రోసిస్ వంటి కాలేయ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. క్రమం తప్పకుండా గ్రీన్ టీని తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో మనకు దోహదపడతాయి.

### బీట్ రూట్, నిమ్మకాయ..

బీట్‌రూట్ రసం కూడా కాలేయ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయానికి ఒక సహజ టానిక్ లాగా పని చేస్తుంది. బీట్‌రూట్ రసంలో ఉండే బీటాలైన్లు, నైట్రేట్లు కాలేయం నిర్విషీకరణ ఎంజైమ్‌లను పెంచుతాయి. బీట్‌రూట్ రసం తీసుకోవడం వల్ల కాలేయ వాపు తగ్గుతుంది. అలాగే ఆకుకూరలు, క్యారెట్లు, సెలెరీ వంటి వాటితో జ్యూస్ చేసి తీసుకోవడం వల్ల కాలేయంలో డీటాక్సిఫికేషన్ ప్రక్రియతో పాటు కాలేయం ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. రోజూ ఒక గ్లాస్ నిమ్మకాయ నీరు తాగడం వల్ల కాలేయం సహజంగా శుభ్రపడుతుంది. నిమ్మకాయ నీరే అని చాలా మంది తేలికగా తీసుకుంటారు.

### గుమ్మడి గింజలను రోజూ తింటే
## ఎలాంటి లాభాలు కలుగుతాయి..
### కచ్చితంగా తెలుసుకోవాల్సిన విషయాలు..



మన ఆరోగ్యానికి మేలు చేసే శక్తివంతమైన గింజల్లో గుమ్మడి గింజలు కూడా ఒకటి. ఇవి చిన్నగా ఉన్నప్పటికీ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పవచ్చు. వీటితో మొక్కల ఆధారిత ప్రోటీన్ తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, మెగ్నీషియం, జింక్, ఫాస్పరస్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. వీటిని పచ్చిగా, కాల్చుకుని లేదా స్మూతీ, సలాడ్ వంటి వాటితో కలిపి తీసుకోవచ్చు. గుమ్మడి గింజలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి అనేక శారీరక విధుల్లో కీలక పాత్ర పోషిస్తాయి. అసలు ఈ గుమ్మడి గింజలను రోజు వారీ ఆహారంలో భాగంగా ఎందుకు తీసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.

**గుండె ఆరోగ్యానికి..**

గుమ్మడి గింజల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. వీటిలో మంచి కొలెస్ట్రాల్ ను, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఇతర పోషకాలు కూడా ఉంటాయి. ఈ గింజలను ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల లిపిడ్ ప్రొఫైల్స్ పై సానుకూల ప్రభావాలను చూపిస్తున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే గుమ్మడి గింజలను భోజనంలో తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ తో బాధపడే వారిలో గ్లైసెమిక్ నియంత్రణ మెరుగుపడుతుందని అధ్యయనాల ద్వారా నిరూపించారు. వీటిలో ఉండే ఫైబర్, ప్రోటీన్ జీర్ణక్రియను నెమ్మదింపజేయడంతో పాటు గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తుంది. భోజనం తరువాత రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. అంతేకాకుండా గుమ్మడి గింజల్లో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడతాయని వైద్యులు చెబుతున్నారు.

**నిద్రలేమికి..**

ఇక గుమ్మడి గింజల్లో మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ ఉంటాయి. ఇవి రెండూ కూడా ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తాయి. గుమ్మడి గింజలను తీసుకోవడం వల్ల నిద్ర నాణ్యత, వ్యవధి కూడా పెరుగుతుంది. నిద్రలేమి సమస్యతో బాధపడే వారు రోజూ గుప్పెడు గుమ్మడి గింజలను తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్యలు తగ్గి మంచి నిద్రను సొంతం చేసుకోవచ్చు. అదే విధంగా గుమ్మడి గింజల్లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. శరీరంలో హార్మోన్ల ఉత్పత్తికి, నియంత్రణలకు జింక్ చాలా అవసరం. పురుషుల్లో టెస్టోస్టిరాన్ సంశ్లేషణ, మహిళల్లో మొత్తం హార్మోన్ల సమతుల్యతలో, పునురుత్పత్తి ఆరోగ్యంలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది.

**పురుషుల ఆరోగ్యానికి..**

గుమ్మడి గింజలను తీసుకోవడం వల్ల సంతానోత్పత్తికి మద్దతు లభిస్తుంది. శరీర జీవక్రియతో పాటు శరీర రోగనిరోధక శక్తి కూడా మెరుగుపడుతుంది. గుమ్మడి గింజల్లో మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి తగినంత శక్తి లభిస్తుంది. ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణక్రియ, హృదయ ఆరోగ్యంతో పాటు వివిధ శారీరక విధులు మెరుగుపడతాయి. వీటిని తీసుకోవడం వల్ల పోషకాహార లోపాల నుండి బయటపడవచ్చు. ముఖ్యంగా మొక్క ఆధారిత ప్రోటీన్ తీసుకోవాలనుకునే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పవచ్చు. ఇలా అనేక రకాలుగా మన మొత్తం శరీర ఆరోగ్యానికి ఇవి మేలు చేస్తాయి కనుక వీటిని తప్పకుండా ఆహారంలో భాగంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కాకర ఆకులతోనూ అనేక లాభాలు..
### తరచూ తీసుకోవడం మరిచిపోవద్దు..



చేదుగా ఉండే కాకరకాయలను కూడా మనం ఆహారంలో భాగంగా తీసుకుంటూ ఉంటాం. ఇతర కూరగాయల లాగా కాకరకాయలు కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే కేవలం కాకరకాయలే కాకుండా కాకరకాయ ఆకులు కూడా మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని మీకు తెలుసా.. కాకరకాయల లాగా కాకర ఆకులు కూడా అనేక పోషకాలను, యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. సాంప్రదాయ వైద్యంలో వీటిని అనేక సమస్యలకు నివారణగా ఉపయోగిస్తారు. కాకర ఆకుల్లో విటమిన్ ఎ, సి, ఫోలేట్, పొటాషియం, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. మధుమేహంతో బాధపడే వారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి.

**జీర్ణ సమస్యలకు..**

ఈ ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడంలో, మలబద్దకాన్ని తగ్గించడంలో ఇవి మనకు ఎంతో సహాయపడతాయి. కాకర ఆకుల్లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాం. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో, కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మ ఆరోగ్యాన్ని పెంచడంలో ఎంతో సహాయపడతాయి. ఈ ఆకుల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. తద్వారా బరువు తగ్గడంలో కూడా ఇవి మనకు దోహదపడతాయి. కాకర ఆకులు కాలేయ పనితీరుకు కూడా మద్దతును ఇస్తాయి. శరీరం నుండి వ్యర్థాలను తొలగించడంలో కాలేయానికి ఇవి మద్దతును ఇస్తాయి. తద్వారా శరీర మొత్తం ఆరోగ్యాన్ని కాపాడడంలో ఇవి ఎంతో దోహదం చేస్తాయి.

**ఇలా తీసుకోవచ్చు..**

ఇలా అనేక రకాలుగా కాకర ఆకులు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకులతో నేరుగా జ్యూస్ చేసి అందులో నిమ్మరసం కలిపి తీసుకోవచ్చు. అలాగే అరటిపండ్లు, ఆపిల్ పండ్లు వంటి వాటితో కలిపి స్మూతీగా చేసి తీసుకోవచ్చు. కాకర ఆకులు మన ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ మధుమేహం ఉన్న వారు వీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఈ ఆకులను తీసుకునే ముందు చక్కెర స్థాయిలను పరీక్షించుకోవాలి. ఎందుకంటే కాకరఆకులు చక్కెర స్థాయిలను గణనీయంగా తగ్గిస్తాయి. ఇవి డయాబెటిస్ మందులతో కలిసినప్పుడు చక్కెర స్థాయిలు మరింత తగ్గి హైపోగ్లైసీమియాకు దారి తీసే అవకాశం ఉంది. కనుక వీటిని తీసుకునే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# నారింజ పండ్లను నిల్వ చేస్తున్నారా..?
### పాడవకుండా ఉండాలంటే ఇలా చేయండి..!



మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండ్లల్లో నారింజ పండు ఒకటి. వీటిలో విటమిన్ సితో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. పిల్లలు కూడా వీటిని ఇష్టంగా తింటారని చెప్పవచ్చు. అలాగే ఇవి మనకు తక్కువ ధరలోనే లభిస్తూ ఉంటాయి. కనుక వీటిని ఎక్కువ మొత్తంలో వారానికి సరిపడా కొనుగోలు చేసి నిల్వ చేస్తూ ఉంటారు. అయితే నారింజ పండ్లను నిల్వ చేయడం చాలా సులభం అనుకుంటూ ఉంటారు. చాలా మంది వీటిని బయటే ఉంచి నిల్వ చేస్తూ ఉంటారు. కానీ అవి కొన్నిసార్లు మనం తినకముందే చెడిపోతూ ఉంటాయి. వీటిలో నీటిశాతం ఎక్కువగా ఉంటుంది కనుక మెత్తగా అవ్వడం, పండ్ల నుండి నీరు కారడం వంటివి జరుగుతూ ఉంటాయి. కొన్ని చిట్కాలను పాటించడం వల్ల నారింజ పండ్లు పాడవకుండా ఎక్కువ కాలం పాటు నిల్వ చేసుకోవచ్చు. నారింజ పండ్లను నిల్వ చేసే కొన్ని చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**నీటితో కడగవద్దు..**

నారింజ పండ్లను ఫ్రిజ్ లో ఉంచి నిల్వ చేసుకోవచ్చు. ఫ్రిజ్ లో ఉంచడం వల్ల ఎక్కువ కాలం పాటు నిల్వ ఉంటాయి. ఫ్రిజ్ లో ఉండే తక్కువ ఉష్ణోగ్రతలు నారింజ పండ్లు పాడవ్వడాన్ని నెమ్మదిస్తాయి. ఫ్రిజ్ లో ఉంచడం వల్ల నారింజ పండ్లు పాడవకుండా, తాజాగా, జ్యూసీగా ఉంటాయి. అలాగే వీటిని నిల్వ చేసే ముందు నీటితో కడగకూడదు. నీటితో కడగడం వల్ల వాటిపై ఉండే తేమ కారణంగా బూజు పట్టే అవకాశం ఉంది. కనుక నారింజ పండ్లను తినే ముందే కడుక్కోవడం మంచిది. అలాగే వీటిని ప్లాస్టిక్ సంచుల్లో నిల్వ చేయకూడదు. మెష్, కాటన్ బ్యాగ్ లేదా రంధ్రాలు ఉన్న బ్యాగుల్లో నిల్వ చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల గాలి తగిలి నారింజలు పాడవకుండా ఉంటాయి.

**ఎండ, వేడి తగలవద్దు..**

అదే విధంగా వీటిని ఘాటైన వాసనలు వచ్చే ఆహార పదార్థాల నుండి దూరంగా ఉంచాలి. వీటిని ఫ్రిజ్ లో ప్రత్యేక కంటైనర్ లో ఉంచి నిల్వ చేయాలి. వీటిని ఫ్రిజ్ లో నిల్వ చేసినప్పటికీ అప్పుడప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలి. మెత్తగా, బూజు పట్టినట్టు కనిపించిన పండ్లను వేరు చేయాలి. పాడైన పండ్ల వల్ల ఇతర పండ్లు పాడయ్యే అవకాశం ఉంది. అలాగే నారింజ పండ్లను నిల్వ చేసే ముందు కంటైనర్ లో అడుగున కాగితపు టవల్ ను వేయాలి. ఇలా చేయడం వల్ల అదనంగా ఉండే తేమ గ్రహించబడుతుంది. ఒకవేళ వీటిని ఫ్రిజ్ లో ఉంచకపోతే గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేయడం వల్ల ఒక వారంపాటు పాడవకుండా ఉంటాయి. వేడి, ఎండ తగలకుండా నిల్వ చేసుకోవాలి.

**ఈ పండ్లతో కలపకూడదు..**

అలాగే వీటిని ఎత్తుగా పేర్చి నిల్వ చేయకూడదు. ఒకేపొర వచ్చేటట్టు నిల్వ చేసుకోవాలి లేదా గాలి తగిలేలా చిన్న కుప్పలాగా నిల్వ చేసుకోవాలి. ఇక వీటిని అరటి పండ్లు, ఆపిల్స్ తో కలిపి నిల్వ చేసుకోకూడదు. ఇవి ఇథనాల్ ను విడుదల చేస్తాయి. దీంతో నారింజ పండ్లు త్వరగా పాడైపోయే అవకాశం ఉంది. కనుక వీటిని వేరుగా నిల్వ చేయడం మంచిది. ఇక ఎక్కువ మొత్తంలో నారింజ పండ్లు ఉన్నప్పుడు వాటిని తొక్క తీసి గాలి చొరబడని కంటైనర్ లో వేసి ఫ్రిజ్ లో ఉంచి నిల్వ చేసుకుని జ్యూస్, స్మూతీ, డెజర్ట్ వంటి వాటి కోసం ఉపయోగించుకోవాలి. ఇలా చేయడం వల్ల నారింజ పండ్లు పాడవకుండా ఎక్కువ కాలం పాటు నిల్వ చేసుకోవచ్చు.

### షుగర్ ఉన్నవారు రోజూ తప్పనిసరిగా
# పాటించాల్సిన జాగ్రత్తలు ఇవే..
### లేదంటే షుగర్ కంట్రోల్ అవదు..

డయాబెటిస్ తో బాధపడే వారు రక్తంలో చక్కెర స్థాయిల్లో హెచ్చుతగ్గులను ఎదుర్కొంటూ ఉంటారు. ఆహారంలో మార్పులు, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం వంటి అనేక కారణాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ముఖ్యంగా ఈ చక్కెర స్థాయిలు ఉదయం సమయంలో ఎక్కువగా ఉంటాయి. తెల్లవారుజామున 3 గంటల నుండి 8 గంటల మధ్యలో రోజంతటికీ శరీరాన్ని సిద్ధం చేయడానికి కార్టిసాల్, గ్లూకాగాన్ వంటి హార్మోన్లు ఎక్కువగా విడుదల అవుతాయి. ఈ హార్మోన్లు ఇన్సులిన్ నిరోధకతను పెంచుతాయి. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఉదయం పూట ఎక్కువగా ఉంటాయి. రక్తంలో అధికంగా ఉండే ఈ చక్కెర స్థాయిలు మొత్తం శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు, నరాలు దెబ్బతినడం, దృష్టి లోపాలు వంటి అనేక సమస్యలు తలెత్తుతాయి. కనుక రక్తంలో చక్కెర స్థాయిలను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాలి.

**ఖాళీ కడుపుతో గ్లాస్ నీళ్లు..**

ఉదయం పూట ఆరోగ్యకరమైన దినచర్యను పాటించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. కొన్ని చిట్కాలను పాటించడం వల్ల ఉదయం పూట రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నిరోధించవచ్చు. ఉదయం పూట రక్తంలో చక్కెర స్థాయిలను ముందుగా పరీక్షించుకోవాలి. దీంతో మనం ఎటువంటి ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలో తెలుస్తుంది. ఉదయం పూట ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా



కార్బొహైడ్రేట్స్ తక్కువగా ఉండే అల్పాహారాన్ని తీసుకోవాలి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అడ్డుకుంటుంది. నిద్ర లేచిన తరువాత ఒక గ్లాస్ నీటిని తాగాలి. రాత్రంతా నీరు తాగకపోవడం వల్ల ఉదయం పూట శరీరం డీహైడ్రెటెడ్ గా ఉంటుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. నీరు తాగడం వల్ల అదనంగా ఉండే గ్లూకోజ్ బయటకు వెళ్తుంది. కనుక నిద్ర లేచిన తరువాత వెంటనే నీటిని తాగడం అలవాటు చేసుకోవాలి.


**తేలికపాటి వ్యాయామాలు..**

రోజూ ఉదయం పూట 10 నుండి 15 నిమిషాల పాటు శరీరానికి సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరిగే అవకాశం ఉంటుంది. అలాగే అల్పాహారం తీసుకోవడానికి ముందు తేలికపాటి వ్యాయామాలు చేయడం, నడవడం వంటివి చేయాలి. తేలికపాటి వ్యాయామాలు చేయడం వల్ల ఇన్సులిన్ అవసరం లేకుండానే శరీరం నుండి గ్లూకోజ్ బయటకు వెల్లిపోతుంది. అయితే ఖాళీ కడుపుతో బరువైన వ్యాయామాలు చేయడం మంచిది కాదు. ఉదయాన్నే కార్టిసాల్ స్థాయిలు తగ్గేలా 5 నిమిషాల పాటు లోతైన శ్వాస వ్యాయామాలు చేయడం, ధ్యానం వంటివి చేయడం అలవాటు చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి.

**అల్పాహారం తప్పనిసరి..**

అలాగే ఉదయం పూట తప్పకుండా అల్పాహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ సమయం తినకుండా ఉండడం వల్ల గ్లూకోజ్ ఎక్కువగా విడుదల అవుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఉదయం పూట చక్కెర కలిగిన జ్యూస్ లు తీసుకోవడం మానేయాలి. ఇవి నేరుగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. కనుక చక్కెర లేని జ్యూస్ లు తీసుకోవడం, నీటిలో నిమ్మకాయ కలిపి తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. ఆహారంలో ఆరోగ్యకరమైన కొవ్వులను తీసుకోవాలి. ఇవి కార్బొహైడ్రేట్ల శోషణను తగ్గిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఉదయం పూట దినచర్యలో భాగంగా ఈ అలవాట్లను పాటించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా స్థిరంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు.





# 'బిగ్‌బాస్‌కు నేను సెట్ కాను'..

ఫోక్ సాంగ్స్, డ్యాన్స్ ప్రదర్శనలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాగదుర్గ ఇప్పుడు హీరోయిన్‌గా కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది. ఇడుపు కాయితం చిత్రంతో వెండితెరకు పరిచయం అవుతున్న ఆమె పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాసు వర్క్స్ బ్యానర్లపై నిర్మిస్తుండగా, ప్రియదర్శి హీరోగా నటిస్తున్నారు. ఇందులో నాగదుర్గ 'శ్రీలత' అనే తెలంగాణ యువతి పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు సినిమాపై ఆసక్తిని పెంచగా, 'ఇడుపు కాయితం' టైటిల్ కూడా సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో నాగదుర్గ వరుస ఇంటర్వ్యూలతో ప్రేక్షకులకు మరింత చేరువవుతోంది. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన నాగదుర్గ, తనకు బిగ్ బాస్ తెలుగు నుంచి ఆఫర్ వచ్చిన మాట నిజమేనని వెల్లడించింది. అయితే తాను ఆ షోకు సరిపోనని భావించి ఆ అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పింది.నాకు భయం అనేది లేదు. కానీ బిగ్‌బాస్ షోకు నేను సెట్ కాను అనిపించింది. నేను చాలా సైలెంట్‌గా ఉంటాను. మొహమాటం ఎక్కువ. ఎవరికైనా 'నో' చెప్పాలన్నా చాలా ఇబ్బంది పడతాను. నా భావాల కంటే ఎదుటివారి భావాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాను. అదే కొన్ని సందర్భాల్లో నాకు సమస్యగా మారుతుంది. కొన్నిసార్లు ఎదుటివారిని బాధ పెట్టకూడదనే ఆలోచనతో నేనే బాధపడుతూ ఏడ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి" అని నాగదుర్గ చెప్పింది. బిగ్‌బాస్ ఆఫర్ వచ్చినప్పుడు కుటుంబ సభ్యులు ఇచ్చిన సలహాల గురించి కూడా నాగదుర్గ ఆసక్తికర విషయాలు పంచుకుంది.

# నా అలవాటు మార్చుకోను

ఎన్‌ఐఏ ఏజెంట్ వైష్ణవిగా 'స్పై' సినిమాతో తెలుగు చిత్రసీమకు పరిచయమైన నటి ఐశ్వర్య మేనన్. ఆ తరువాత 'భజే వాయు వేగమ్'తో మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆ రెండు చిత్రాలూ ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా.. తనకంటూ ఫ్యాన్ ఫాలోయింగ్ పెంచుకున్నది ఈ భామ. ఒకవైపు కన్నడ, తమిళ్, మలయాళ సినిమాల్లో నటిస్తూనే మరోవైపు టాలీవుడ్‌లోనూ పాగావేసిన ఈ ముద్దుగుమ్మ ఈసారి 'నాగబంధం'తో రంగంలోకి దిగింది. ఈ సందర్భంగా ఆమె పంచుకున్న కార్‌వాన్ కబుర్లు ఇవి. మాది వాస్తవానికి కేరళం రాష్ట్రం. కొన్ని కారణాల వల్ల తమిళనాడులోని ఈరోడ్‌కు వలసొచ్చి అక్కడే స్థిరపడ్డాం. దీంతో నా బాల్యమంతా తమిళనాడులోనే గడిచింది. బీటెక్ వరకు చదువుకున్న నాకు సినిమాల్లో నటించాలనే బలమైన కోరిక ఉండేది. ఆ ఆసక్తితోనే అవకాశాల కోసం ప్రయత్నించి కోలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చాను. నాకు సంతోషం వచ్చినా, బాధ కలిగినా సోషల్‌మీడియాలో వ్యక్తం చేయడం అలవాటు. బాధకంటే ఆనందాన్నే ఎక్కువగా పంచుకుంటాను. ఓ సందర్భంలో నా ఫొటోల ను పోస్ట్ చేయగా.. సినిమా ఆఫర్ల కోసం ఇలాంటి ఫొటోలు పోస్ట్ చేస్తుందని చాలామంది బ్యాడ్ కామెంట్లతో విమర్శించారు. నన్ను ద్వేషించేవారికి నేను చెప్పేది ఒక్కటే. మీరు ఎగతాళి చేసినా, విమర్శించినా ఒకరికోసం నా అలవాటును మార్చుకోను. ఇతర భాషల్లో చేస్తున్న సినిమాలు మంచి ఆదరణకు నోచుకుంటున్నాయి. అందుకే తెలుగులోనూ నా టాలెంట్‌ను నిరూపించు కునేందుకు వచ్చాను. గతంలో నేను నటించిన రెండు టాలీవుడ్ సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపో యాయి. అయినా కూడా ఇక్కడ నిలదొక్కుకునేందుకు ప్రయత్నాలు చేస్తునే ఉన్నాను. విజయానికి ముందు ఓటమి ఎదురవుతుందంటారు కదా. ఆ పాలసీనే నేను ఫాలో అవుతున్నా. కచ్చితంగా సక్సెస్ అవుతా. 'నాగబం ధం' ప్రేక్షకులను సరికొత్త ఆధ్యాత్మిక, అడ్వెంచర్ ప్రపంచంలోకి తీసుకెళ్లేలా రూపొందిన సినిమా. అనంత పద్మనాభస్వామి ఆలయం, అక్కడి నాగబంధం రహస్యాల కాన్సెప్ట్ ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. విరాట్ కర్ణ, నభా నటేశ్‌లతో కలిసి సినిమాలో నటించడం కొత్త అనుభూతినిచ్చింది. నా అభిమాన నటుడు మలయాళం మెగాస్టార్ మమ్ముట్టి గారే. ఆయనతో ఒక్కసారైనా నటించాలనే కోరిక ఉండేది. ఆ అవకాశం అంత త్వరగా వస్తుందని అస్సలు ఊహించలేదు. ఆయనతో కలిసి నటించడాన్ని నేను ఎన్నటికీ మరిచిపోలేను. మమ్ముట్టి నటించిన బజూకా సినిమాలో నేను కీలకపాత్ర పోషిం చాను. ఈ చిత్రంలో నా నటనకు మంచి మార్కులే పడ్డాయి.

# రోజూ వేధించేవారు..

## చివరకు రాయి విసిరా .. స్కూల్ రోజుల్లో ఎదురైన చేదు అనుభవం



యువ నటి కయాదు లోహర్ తన స్కూల్ రోజుల్లో ఎదుర్కొన్న వేధింపుల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. పదో తరగతి చదువుతున్న సమయంలో కొందరు యువకుల వేధింపులను ఎదుర్కొన్నానని, ఒక దశలో సహనం కోల్పోయి ఆవేశంతో రాయి విసిరిన సంఘటన ఇప్పటికీ గుర్తుందని ఆమె చెప్పుకొచ్చారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన కయాదు లోహర్, తాను పదో తరగతి చదువుతున్న రోజుల్లో ఇంటికి సమీపంలో ఉన్న ట్యూషన్‌కు వెళ్లేదాన్నని తెలిపారు. ఆ మార్గంలో ప్రతిరోజూ కొందరు అబ్బాయిలు తనను వేధించేవారని చెప్పారు. మొదటి రోజు వాటిని పట్టించుకోలేదని, రెండో రోజు కూడా మౌనంగానే వెళ్లిపోయానని, కానీ మూడో రోజు మాత్రం పరిస్థితి భరించలేకపోయానని ఆమె గుర్తు చేసుకున్నారు. ఆ రోజు తీవ్ర కోపంతో రోడ్డుపై ఉన్న రాయిని తీసుకుని వారివైపు విసిరినట్లు కయాదు తెలిపారు. ఆ రాయి ఒక యువకుడి తలకు తగలడంతో అతడికి గాయమై రక్తస్రావం జరిగిందని చెప్పారు. ఆ ఘటన తర్వాత తాను అక్కడి నుంచి వెళ్లిపోయానని, తర్వాత ఏమైందో తనకు తెలియదని పేర్కొన్నారు. ఆ సమయంలో కోపం, భయం, నిస్సహాయత కలిసి తనను అలా స్పందించేలా చేశాయని వివరించారు. ఆ సంఘటనను ఇప్పుడు తిరిగి గుర్తు చేసుకుంటే, ఎవరినైనా గాయపరచడం సరైన పద్ధతి కాదని కయాదు అంగీకరించారు. హింస ఎప్పుడూ పరిష్కారం కాదని చెప్పిన ఆమె, అయితే అప్పటి పరిస్థితుల్లో తనకు ఎదురైన వేధింపులు, మానసిక ఒత్తిడి కారణంగానే అలా ప్రవర్తించాల్సి వచ్చిందని తెలిపారు. సాధారణంగా తాను ప్రశాంత స్వభావం కలిగిన వ్యక్తినని, కానీ ఎవరైనా తప్పు చేస్తే దానిని మౌనంగా భరించడం కూడా సరికాదని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కయాదు లోహర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహిళలు, విద్యార్థినులు విద్యాసంస్థలకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఎదుర్కొనే వేధింపుల సమస్యపై మరోసారి చర్చ మొదలైంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా చర్యలు మరింత బలోపేతం కావాలని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు

ప్రస్తుతం కయాదు లోహర్ పలు భాషల్లో వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఆమె నటించిన 'ఇధయమ్ మురళి' జూలై 10న విడుదల కానుండగా, 'ఇమ్మోర్టల్' జూలై 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే 'ఐ యామ్ గేమ్', 'ఖలీఫా', 'ది ప్యారడైజ్' వంటి చిత్రాలతో పాటు హీరో సూర్య నటిస్తున్న మరో చిత్రంలోనూ ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. న్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad,